వాహనాల తనిఖీలో 161 మద్యం బాటిల్లు స్వాధీనం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రానున్న ఎన్నికలను పురస్కరించుకొని వాహనాల తనిఖీల్లో భాగంగా పోలీసులు గోవా నుంచి అక్రమంగా ప్రొద్దుటూరుకు ఇన్నోవా వాహనంలో తరలిస్తున్న 161 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు ప్రొద్దుటూరు సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ ప్రేరణకుమార్ తెలిపారు. ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రొద్దుటూరు మండలం చిన్న శెట్టిపల్లి క్రాస్ వద్ద రూరల్ సీఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేస్తుండగా అమృతా నగర్ నివాసి కాటం వీరేంద్ర , కోగటం షరీఫ్ , వడ్డ వెంకట నాగచైతన్య లు ఇన్నోవా వాహనంలో వెళ్తుండగా తనిఖీ చేయగా గోవా రాష్ట్రం నుంచి తెచ్చిన మద్యం బాటిల్లు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకొని ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ రమణారెడ్డి ఎస్సైలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 15, జనవరి 2024 — 8 పేజీలు

భూహక్కు చట్టం కాదు...

భూబకాసురుల చట్టం

ఉపసంహరించుకునేంత వరకు ఉద్యమం- భోగిమంటల్లో జీవో ప్రతుల దహనం

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన నిషేధిత భూముల జాబితా 22 ఏ చట్ట సవరణ, సిఏఆర్డి ప్రైమ్ 2.0 సచివాలయాలకు భూముల రిజిస్ట్రేషన్ చేసే హోదా కల్పన, శాశ్వత భూ హక్కు చట్టం 27/2023 తీసుకురావడం వెనక ఈ రాష్ట్రంలో విలువైన ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ఆక్రమించి అమ్ముకొని సొమ్ము చేసుకునే కుట్రలు దాగి ఉన్నాయని భూబకాసురుల చట్టం ఉపసంహరించుకునేంతవరకు ఉద్య మం ఆగదని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద భోగిమంటల్లో జీవో ప్రతుల దగ్ధం అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో భూమిలేని పేదలకు బంజరు భూములు పంపిణీ చేసేందుకు పాలక ప్రభుత్వాలు అసైన్మెంట్ కమిటీల ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు భూములు కేటాయించారన్నారు. వారికి కేటాయించిన భూములు కొంతమంది అన్యాక్రాంతం చేయడం, దౌర్జన్యంగా కొనుగోలు చేయడం వంటి చర్యలకు పాల్పడుతు న్నారని అసైన్మెంట్ భూములను అమ్మడం, కొనుగోలు ఆపాలని చేసిన విజ్ఞప్తులకు అసైన్మెంట్, దేవాదాయ, ఇనామ్, వక్ఫ్ బోర్డు, వంక, వాగు, చెరువు, రస్తా భూములను నిషేధిత భూముల జాబితా 22ఏలో చేర్చిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డాట్ ల్యాండ్ క్రమబద్ధీకరణ పేరుతో అసైన్మెంట్ భూములను నిషేధిత భూములను రిజిస్ట్రేషన్కు అంగీకరిస్తూ 22 ఏ చట్ట సవరణ చేసి ఆక్రమించి అమ్ముకోవడానికి ద్వారాలు తెరిచారన్నారు దీనివల్ల భవిష్య త్తులో దళిత బహుజన మైనారిటీ వర్గాలకు భూమిని శాశ్వతం గా దూరం చేయడమే అవుతుందన్నారు. అధికారులను ప్రలోభ పెట్టి తప్పుడు పత్రాలు సృష్టించి అడ్డగోలుగా ఆక్రమించిన అధికార పార్టీ నేతల ఆస్తిని చట్టబద్ధత కల్పించేందుకు శాశ్వత భూహక్కు చట్టం 27/2023 తీసుకువచ్చి అధికార పార్టీ నామినేటెడ్ ట్రిబనల్కు సర్వహక్కులు కల్పించి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా తీసుకు వచ్చారన్నారు. అందుకోసం తక్కువ సమయంలో ఎక్కువ భూములను అధికార పార్టీ కనుసన్నల్లో రిజిస్ట్రేషన్ చేయించేందుకు గ్రామ వార్డు సచివాల యాలకు సబ్ రిజిస్ట్రార్ స్థాయి అధికారాలు కట్టబెట్టి పార్టీ కనుసన్నల్లో అధికారికంగా ఆస్తులను కబ్జా చేసేందుకు జగన్ సర్కార్ కుట్రలు చేస్తుందన్నారు. అధికార పార్టీ కుట్రలను తిప్పి కొట్టకపోతే భవిష్యత్తులో ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులకు రక్షణ లేకుండా పోతుంది అన్నారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి, ఐఏఎల్ జిల్లా కార్యదర్శి సి సుబ్రహ్మణ్యం, సిపిఐ నగర సహాయ కార్యదర్శి కెసి బాధల్లా, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగా సురేష్, సావంత్ సుధాకర్, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు టి మనోహర్ రెడ్డి, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి కె.మునయ్య, గిరిజన సమాఖ్య బ్రహ్మం, ఏఐటీయూసీ లింగన్న, ఆర్.బాబు, సుబ్బరాయుడు, ఏపీ రైతు సంఘం బాల చంద్రయ్య, చంద్రశేఖర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ కె.శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ భూ హక్కుల చట్టాన్ని

రద్దు చేయాలి

ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్

విశాలాంధ్ర - కమలాపురం : ప్రజల ఆస్తులకు భద్రత లేని ఆంధ్రప్రదేశ్ భూ హక్కుల చట్టం-27/2023ను రద్దు చెయ్యాలని అధికార పార్టీ ఆదేశాల ప్రకారం నిర్ణయాలు తీసుకొనే రెవెన్యూ అధికారులు ఇతర యంత్రాంగం ప్రజల ఆస్తులకు హక్కులను నిర్ణయిస్తారని అలా నిర్ణయించిన హక్కులను టైటిల్ రిజిస్టర్లో నమోదు చేస్తారని భూ హక్కుదారులకు ఇది శాశ్వతంగా హక్కును కల్పిస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన శాశ్వత భూ హక్కు చట్టం 27-2023 (ల్యాండ్ టైటింగ్ యాక్ట్ -27/2023) ద్వారా చెప్పడం హాస్యస్పదంగా ఉందనీ ఈ చట్టాన్ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కమలాపురంలోని విలేకరులతో మాట్లాడుతూ భోగి పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన శాశ్వత భూ హక్కు చట్టం జీవో ప్రతులను రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం భోగిమంటల్లో దహనం చేశారని తెలిపారు. రాష్ట్రంలోఇప్పటివరకు రెవెన్యూ అధికారులు చేసిన, చేస్తున్న తప్పుడు రికార్డులతో చిన్న సన్నకారు రైతులు వారి భూ హక్కులను కోల్పోతూ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. మళ్లీ అదే అధికారులే ప్రజల భూములకు శాశ్వత హక్కులను కల్పించడానికి ఈ చట్టం ద్వారా అధికారాలను కల్పించడం అదే ఫైనల్

-2లో

జమ్మలమడుగు వైసిపిలో అసంతృప్తి సెగలు

ఎమ్మెల్యేపై గుర్రుగా ఉన్న గ్రామస్థాయి నేతలు

ఈసారి ఎన్నికల్లో పట్టిపట్టనట్లు ఉండాలని నిర్ణయం

విశాలాంధ్ర -మైలవరం : జమ్మలమడుగు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేడర్లో అసంతృప్తి సెగలు రగిలిపోతున్నాయి. 2019 ఎన్నికలకు ముందు వీరు పడిన కష్టానికి ఫలితం ఉంటుందని భావించిన గ్రామస్థాయి నేతలు, కార్యకర్తలు.. ప్రభుత్వము వచ్చిన కొన్నాళ్ల వరకు వేసి చూశారు. ఏళ్ళు గడిచిపోతున్నా ఎలాంటి ఫలితం లేకపోవడంతో వీరంతా చాలా రోజులుగా పార్టీ కార్యక్రమాల పట్ల స్తబ్దుగా ఉన్నారు. చివరకు 2024 ఎన్నికల దగ్గర పడేటప్పుడైనా నియోజకవర్గ నేత తమను చేరదీస్తాడని తమ ఆర్థిక నష్టాన్ని ఏదో రకంగా పూడుస్తాడని ఆశించారు. 2024 సంవత్సరంలోకి ప్రవేశించినప్పటికీ అటువైపు నుంచి స్పందన లేకపోవడంతో వీరంతా నియోజకవర్గ నేతపై గుర్రుగా ఉన్నారు. 2024 ఎన్నికల్లో తగిన శాస్తి చేయాలని వీరంతా నిరీక్షిస్తున్నట్లు తెలుస్తోంది.

నష్టపోయింది ఒకరు.. ఆర్థిక లబ్ధి చేకూరుతోంది మరొకరికి: జగన్ రెడ్డి పార్టీ పెట్టినప్పటి నుంచి జమ్మలమడుగు నియోజకవర్గంలో చాలామంది నేతలు ఆ పార్టీలోనే ఉంటూ పార్టీ కోసం తమ తమ గ్రామాల్లో అంతో ఇంతో చేతినుంచి ఖర్చు పెట్టుకుంటూ వస్తు న్నారు. ఆదినారాయణ రెడ్డి వైఎస్ఆర్సిపి లో ఉన్నంత కాలం తమకు ఆర్థిక లోటు లేకుండా ఉండేదని మీరు చెబుతున్నారు. ఎప్పుడైతే ఆదినారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీలోకి వెళ్ళాడో వైఎస్ఆర్సిపి లోనే కొనసాగుతున్న గ్రామస్థాయి నాయకులకు పెద్ద చిక్కు వచ్చి పడింది. అప్పట్లో ఇంచార్జిగా ఉన్న సుధీర్ రెడ్డి.. 2019 వరకు కష్టపడితే తర్వాత మన ప్రభుత్వం వస్తుంది అని చెప్పడంతో చాలామంది నేతలు సొంత డబ్బులను సైతం పార్టీ కోసం వెచ్చించి తమ తమ గ్రామాల్లో 2019 ఎన్నికల్లో మంచి మెజారిటీ తెప్పించారు. అయితే ప్రభుత్వం వచ్చాక ఆర్థికంగా వీరిని పటిష్ట పరిచే ప్రయత్నాలు బొత్తిగా జరగలేదు. కేవలం తన బంధువులకు, తనను దగ్గరగా అంటిపెట్టుకున్న వారికి మాత్రమే భారీగా ఆర్థిక లబ్ధి చేకూర్చాడు. దీంతో నష్టపోయింది ఒకరైతే.. ప్రస్తుతం లాభపడుతున్నది వేరొకరని గ్రామస్థాయి నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

రాజకీయాల్లో ఏమైనా జరగొచ్చు: మరో రెండు నెలల్లో ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఇప్పటికైనా గ్రామస్థాయి నేతల ఆర్థిక లోటును పూడ్చి వారికి తగిన గుర్తింపు నిస్తారేమోనని చాలామంది ఎదురు చూశారు. ఆ పరిస్థితి జమ్మలమడుగు నియోజకవర్గ నేతనుంచి మచ్చుకైనా కనిపించకపోవడంతో వీరంతా వైఎస్ఆర్సిపి లో ఉంటున్నట్లు నటించి 2024 ఎన్నికల్లో నియోజకవర్గ నేతపై భారీ దెబ్బ కొట్టాలని ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. కొందరైతే తమ పూర్వ నాయకుడు ఆదినారాయణ రెడ్డికి టచ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. వైఎస్ కుటుంబంపై అభిమానం ఉన్నప్పటికీ నియోజకవర్గ నేతపై ఉన్న అసంతృప్తితో వీరు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీనికితోడు ప్రస్తుత వైఎస్ఆర్సిపి నియోజకవర్గ నేతకు, మాజీ మంత్రి రామసుబ్బారెడ్డితో కూడా సఖ్యత లేకపోవడం మరింత సంక్లిష్టంగా మారింది. పీఆర్ వర్గీయులను ఆకర్షించడంలో ప్రస్తుత ఎమ్మెల్యే పూర్తిగా విఫలం కావడం, సొంత పార్టీలోనే

-2లో

విజేతలకు బహుమతుల పంపిణీ

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణం లోని శిల్పారామం లో జాతీయ యువ జన వారోత్స వాలు మరియు సంక్రాంతి సంబరాలలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మహిళలకు నిర్వహించిన చెంచాతో నిమ్మకాయ పోటీలను శిల్పారామం పరిపాలనధికారి సుధాకర్ ప్రారంభించారు. ఈ పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నా రు. రసవత్తరంగా సాగిన ఈ పోటీలలో మహిళల్లో ప్రథమ బహు మతి సుమన శ్రీ, ద్వితీయ బహుమతి జాహ్నవి, తృతీయ బహుమతి గంగాదేవి లు విజేతలు గా నిలిచారు. మహిళా విజేతలకు శిల్పారా మం పరిపాలనాధికారి సుధాకర్, స్నేహిత అమృత హస్తం సేవా సమితి కార్యదర్శి సునీత, అధ్యక్షులు రాజుల చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి ఉపాధ్యక్షురాలు అనూష, హేమలత, లక్ష్మీదేవి, సభ్యులు పాల్గొన్నారు.

బాలబాలికలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర- పోరుమామిళ్ళ : మండల పరిధిలోని రామా యపల్లి ఎస్టి కాలనీలోని 43 మం ది బాలబా లికలకు ఆదివారం వివేకా నంద ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది చలికాలం నందు దాతల సహకారంతో దాదాపు 400 మంది అనా థలకు, నిరుపేదలకు దుప్ప ట్లు పంపిణీ చేశామన్నారు. కాలనీలోని పిల్లల వ్యక్తిగత పరిశుభ్రత పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదం డ్రులకు సూచించారు. గత కొన్నేళ్లుగా కాలనీ వాసులకు పలు రకా లుగా సహాయసహకా రాలు అందిస్తున్నామన్నారు. దాతల సాయాన్ని సద్వినియోగం చేసుకుని పిల్లల్ని బాగా చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శిరిగిరి శివ, నాలి రమణయ్య, పీరారెడ్డి, సాయికుమార్, సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే సుధీర్

విశాలాంధ్ర- యర్రగుంట్ల : పేదల అభ్యున్నతే వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం లక్ష్య మని ఆ దిశగా సీఎం వైఎస్ జగన్ మోహ న్‌రెడ్డి పాలన సాగిస్తున్నా రని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక పురపాలిక పరిధిలోని రెండవ వార్డులో ఆది వారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమ పథకాలు అందు తున్నాయా లేదా అంటూ ఆరా తీశారు. పేద ప్రజలకు ఆర్థికంగా అండగా నిలిచిన ప్రభుత్వానికి భాసటగా నిలవాలని ఎమ్మెల్యే ప్రజల ను కోరారు. గత టీడీపీ ప్రభుత్వానికి ప్రస్తుత వైసీపీ ప్రభుత్వానికి బేరీజు వేసుకోవాలని సూచించారు. గతంలో ప్రభుత్వ పథకాలు దక్కాలంటే అనేక కష్టాలు ఎదుర్కోవాల్సి వచ్చేదని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు దక్కుతున్నాయని గుర్తుచేశారు. అంతకు ముందు నాయకులకు వార్డులో సాదర స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ వర్రా చంద్రకళతో పాటు పార్టీ సీనియర్ నాయకులు వర్రా డేవిడ్, దండే రవిప్రకాష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

.. వైసీపీలో అసంతృప్తి సెగలు

(మొదటి పేజీ తరువాయి) అసంతృప్తి సెగలు రగిలి పోతుండ దంతో ఈసారి జమ్మలమడుగు నియోజక వర్గంలో వైఎస్ఆర్సిపికి ఎ దురుగాలి వీస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

సీఎం దృష్టికి తీసుకెళ్తున్నాం: ఎంపిపి సావిత్రి, చెన్నకేశవ రెడ్డి: నియోజకవర్గంలోని కార్యకర్తలను పట్టించుకోకపోవడంతో నియోజక వర్గం కార్యకర్తల కోసం త్వరలో సీఎం జగన్ దృష్టికి తీసుకెళ న్నామని మండల అధ్యక్షురాలు చెరెడ్డి సావిత్రి మరియు మండల వైకాపా నేత చెన్నకేశవ రెడ్డి తెలిపారు. తమతో వచ్చే వారు తమను సంప్రదించవచ్చునని సూచించారు.

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోగుల రమేష్

విశాలాంధ్ర-వేంపల్లె: కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోగుల రమేష్ నియమితులయ్యారు. ఆ మేరకు ఆయన కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు నుంచి పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి సమక్షంలో నియామక పత్రాలను అందుకున్నారు. పులివెందులకు చెందిన రమేష్ గత కాలంగా కాంగ్రెస్‌పార్టీలో చురుగ్గా పాల్గొంటూ వస్తున్నారు. బిసి వర్గానికి చెందిన రమేష్‌కు జిల్లా స్థాయిలో పదవి కల్పించడం పట్ల ఆ పార్టీ శ్రేణులు హర్షంవ్యక్తంచేస్తున్నారు. వైనాట్ పులివెందుల అంటూ నినాదం తెరపైకి తెచ్చిన ఆ పార్టీ శ్రేణులకు రమేష్ నియామకం మరింత ఉత్సాహాన్ని కలిగి స్తోంది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాను న్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కృషి చేస్తానన్నారు. ఇప్పటికే చాలా మంది తమ అనుయాయులు, మిత్రులను కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. రాబోవు ఎన్నికల సమ యానికి జిల్లా వ్యా ప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతాన న్నారు. పులివెందుల నియోజ కవర్గ పరిధిలో ప్రత్యర్థిపార్టీ లను దీటుగా ఎదుర్కొం టానని తెలిపా రు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు, పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి, రాయలసీమ కార్యదర్శి జంగా గౌతమ్, జిల్లా అధ్య క్షుడు శ్రీరాములు, పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ కన్వీనరు నజీర్‌అహ్మద్, సహచర నాయ కులు కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి, తుపాకుల నూర్‌బాషా, శివ, వెంగల రెడ్డి, నాగరాజు, విష్ణుప్రీతమ్‌రెడ్డి, చీకటి చార్లెస్, వేంపల్లె కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఊపిరి ఉన్నంత వరకు వైసీపీ కోసం శ్రమిస్తా: చైర్మన్ రసూల్

విశాలాంధ్ర- పులివెందుల: పదువులు ఉన్నా లేకపోయినా వైసీపీ అభ్యున్నతి కోసం చివరి రక్తంబొట్టు ఉన్నంత వరకు శ్రమిస్తానని నూర్‌బాషా కార్పోరేషన్ చైర్మన్ రసూల్ వెల్లడించారు. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రసూల్‌ను స్థానిక వికలాంగుల నెట్‌వర్క్ కార్యాల యంలో ఆదివారం వివిధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా రసూల్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి చదువులతో పాటు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి స్వర్గీయ వివేకా నం దరెడ్డిలు అంటే తనకు ఎంతో ఇష్టమన్నారు. నేడు ముఖ్యమంత్రి జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల సహకారంతో వైసీపీ కోసం కృషి చేస్తున్నానన్నారు. వైసీపీతో పాటు దూదేకుల కులస్థుల అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తా నని తెలిపారు. కార్యక్ర మం లో కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మ న్ వరప్రసాద్, పులివెం దుల వ్యవసాయ మార్కె ట్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు కోడి రమణ, పార్నపల్లి కిషోర్ , ఖాదర్ భాషా, మస్తాన్, దేనియ ల్, చప్పిడి జగదీశ్వర్ రెడ్డి , రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నాయకులు చప్పిడి కృష్ణారెడ్డి, బ్రహ్మానం దరెడ్డి, వైఎస్సార్ సీపీ యూత్ లీడర్ ప్రదీప్ రెడ్డి, పట్ర సంఘం అధ్యక్షులు సారె విజయ్ కుమార్ ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మెకానిక్ శేఖర్, నూర్ బాషా సంఘం నాయకులు ఫక్రుద్దీన్ , గంగులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే ఆరోగ్యం

టీడీపీ నాయకులు గంటా నరహరి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు దృఢమైన శారీరక ఆరోగ్యం కలుగుతుందని మేధోశక్తి కూడా పెరుగు తుందని ప్రతి ఒక యువత క్రీడల పట్ల మక్కువ చూపాలని రాజంపేట నియోజకవర్గం టీడీపీ నాయకులు గంటా నరహరి అన్నారు. ఆదివారం ఆయన రాచపల్లెలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన రాక సందర్భంగా క్రీడాభిమానులు, టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచాపేల్చి బ్యాండు మేళాలతో స్వాగతం పలికారు. అనంతరం మొదటి బహుమతి గెలుచుకున్న వారికి రూ. 40వేలు, రెండో బహుమతి రూ. 30వేలు, మూడో బహుమతి రూ. 10వేలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దేశానికి యువత ఎంతో అవసరమని యువత ముందుకు వచ్చి తలచుకుంటే ఏమైనా జరుగుతుందన్నారు. రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చంద్రబాబునాయుడును సీఎంగా చేసే బాధ్యత యువతపై ఎక్కువగా ఉందని ప్రతి ఒక్కరు టీడీపీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టీడీపీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలిరా డయుడు, మాజీ ఎంపీటీసీ నాగమునిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సుబ్బనరసయ్య నాయుడు, ఖాజాహుసేన్, రంతు, పెద్ద ఎత్తున టీడీపీ కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

భూహక్కుల చట్టాన్ని రద్దు చేయాలి

(మొదటి పేజీ తరువాయి) కావడం దేనికి చిహ్నం. చిన్న సన్న కారు రైతులు, దళితుల భూములను కబ్జా చేయడానికి ఈ భూ హక్కుల చట్టం-27/2023 పనికొస్తుంది. తప్పు వారికి మేలు చేసే విధంగా ఉండదు. ఈ చట్టంలో ఉన్న విషయాలను సమగ్రంగా ఆలోచిస్తే ఈ వాస్తవాలను మనం గమనించవచ్చు. ఈ చట్టం అమల్లోకి వస్తే ఇప్పటివరకు భూములకు ఉన్న 30 రకాల రికార్డులు (పట్టాదారు పాస్బుక్, టైటిల్ డీడ్, అడంగల్ 10 లాంటివి) రద్దు అవుతాయి, జాయింట్ కలెక్టర్ హోదాకు తగ్గని టైటిలింగ్ ఆఫీసర్ భూ యజమాని పేరును టైటిల్ రిజిస్టర్లో రికార్డు చేస్తారు. టైటిలింగ్ ఆఫీసర్ టైటిల్ రిజిస్టర్లో నమోదు చేసిన వ్యక్తి ఆ భూమికి శాశ్వత హక్కుదారుగా వుంటారు. రిజిస్టర్లో నమోదైన వ్యక్తి భూ యజమాని కాదని ఎవరైనా వివాదం చేయదలుచుకుంటే టైటిల్ రిజిస్టర్లో యజమాని పేరు సమోదైన రెండు సంవత్సరాల లోపు జిల్లా స్థాయి ట్రిబ్యునల్లో కేసును దాఖలు చేయాలి. అలా రెండు సంవత్సరాల లోపు గుర్తించి కేసు దాఖలు చేయనిదో యజమాని శాశ్వతంగా భూమి హక్కును కోల్పోతాడు. ఆన్లైన్లో యజమాని పేరు కనిపించకపోవడం వలస చాలామంది చిన్న సన్నకారు రైతులు టైటిల్ రిజిస్టర్లో నమోదైన రెండు సంవత్సరాల లోపు వివరాలు తెలియక శాశ్వతంగా భూమిని కోల్పోయే అవకాశం వుంటుంది. ఈ సమస్యను పరిష్కరించుకోవడానికి స్థానికంగా ఉండే సివిల్ కోర్టులో కేసులు దాఖలు చేసే అవకాశం ఉండదు. జిల్లా స్థాయిలో ఉండే రెవెన్యూ ట్రిబ్యునల్లో న్యాయం జరగలేదు అనుకున్నప్పుడు అక్కడ తీర్పు వెలువడిన 15 రోజుల లోపల రాష్ట్ర స్థాయిలో ఉండే ట్రిబ్యునల్లో అప్పీల్ చేయవలసి ఉంటుంది. అక్కడ కూడా న్యాయం జరగనిచో హైకోర్టులో కేసును దాఖలు చేయవలసి ఉంటుంది.

ఈ విధంగా చేయడం అనేది చిన్న సన్నకారు రైతులకు సాధ్యమయ్యే పనికాదు. జిల్లా స్థాయి ట్రిబ్యునల్, రాష్ట్ర స్థాయి ట్రిబ్యునల్ తర్వాత హైకోర్టులో భూమి హక్కును నిర్ధారించుకోవచ్చని ఈ చట్టం ప్రకారం చెబుతున్నారు. ఇదంతా జరిగేసరికి ఆస్తి కంటే ఖర్చులే ఎక్కువ వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం మనకున్న సీపీసీ ప్రకారం మన ఇంటి ప్రక్కనే ఉన్న కోర్టులో మనకు తెలిసిన న్యాయవాదితో భూమి హక్కును నిర్ధారించుకునే అవకాశంఉంది. ప్రభుత్వం తెచ్చిన భూ హక్కు చట్టం -23 తో మన ఇంటి ప్రక్కనే ఉన్న కోర్టులో కేసు వేయడానికి వీలు లేదంటూ ఈ చట్టంలో నిబంధన ఉంది. ఈ నిబంధన చిన్న సన్నకారు రైతులకు ఉండే కొద్దిపాటి భూములు విషయంలో వారి హక్కును నిర్ధారించుకోవడానికి అవకాశం కోల్పోయి శాశ్వతంగా భూమిని కోల్పోయే అవకాశం ఉంటుంది. ఇరువైపులా న్యాయవాదుల సమక్షంలో విచారణ జరిగిన తర్వాత తీర్పులిస్తున్న కోర్టులను కాదని అధికార పార్టీ నాయకులు చెప్పే మాటలు విని తీర్పులు చెప్పే ట్రిబ్యునల్‌ను నమ్మకోమని ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త చట్టం చెబుతోంది. ఈ చట్టంతో చిన్న సన్నకారు రైతులు భూస్వాముల చేతుల్లో ఇరుక్కుపోయి వారి భూములన్నీ కూడా భూస్వాముల చేతుల్లోకి వెళ్ళిపోయి రాచరిక పాలన వస్తుందనే విషయాన్ని గుర్తించాలి.

ఈ చట్టం రద్దు అయ్యే వరకు పోరాటం చెయ్యాల్సిన అవసరం వుందని మనమందరం గుర్తించాలి. భూ కబ్జాదారులకు వరంగా మారనున్న భూ హక్కుల చట్టం-27/2023. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్తంభం అయిన న్యాయ వ్యవస్థలో న్యాయమూర్తులు తీర్పులను త్వరగా చెప్పడానికి, అధర సంఖ్యలో అర్జీలను నియమించకొని న్యాయ వ్యవస్థను మరింతగా అభివృద్ధి చేయవలసిన మన ప్రభుత్వాలు న్యాయ వ్యవస్థను ప్రజలకు దూరం చేసి తద్వారా భూ కబ్జాలకు పాల్పడి, రాజ్యాంగ విరుద్ధంగా ప్రత్యామ్నాయ రాచరిక వ్యవస్థలను నిర్మించుకునే విధంగా భూ హక్కు చట్టం-27/2023 లాంటివి తీసుకురావడం రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులను భంగపరచడమే అవుతుందనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సభ్యులు గుంటి వేణుగోపాల్, కమలాపురం ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్, ఏరియా సహాయ కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీపీ

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : వీరబల్లి మండలంలోని ఎంపీపీ కార్యాలయం నందు 2024 నూతన విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని మండల, జిల్లా స్థాయి అధికారులకు తెలియజేసేసి దాని పరిష్కారం కోసం కృషి చేసే పాత్రికేయులకు ప్రతి ఒక్కరు రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి ఎంపిడిఓ డి మల్లేశ్వరి వీరబల్లి గ్రామ ప్రజలకు పాత్రికేయులు పాల్గొన్నారు.

వైసిపి నుండి టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-కాశినాయన : కాశినాయన మండలంలోని గొంటువారి పల్లె గ్రామంలో కొండ రామ సుబ్బారెడ్డితో పాటు ఆయన అనుచరులు దాదాపు 100 కుటుంబాలు పైబడి వైసిపి నుండి టిడిపిలోనికి ఆదివారం బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువ నాయకుడు రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మలేక విసుగు చెంది వైకాపా నుండి తెలుగుదేశం పార్టీకి వలసలు మొదలయ్యాయని గుర్తు చేశారు తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన ఏ కార్యకర్తను కూడా అన్ని రకాలుగా ఆదుకొని వారి అభివృద్ధికి వారి వెంట మేముంటామని భరోసా ఇచ్చారు. 2024 బద్వేల్ నియోజకవర్గంలో తెలుగుదేశం అభ్యర్థిని గెలిపించి తీరుతామని నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల చేస్తామని అన్నారు. యువ నాయకుడు రితిష్ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో యువ రక్తాన్ని ఉత్తేజపరిచి తెలుగుదేశం పార్టీని గెలిపిస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వైకాపా నుండి తెదేపాలో చేరిన కొండ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి గుర్తించి మేమందరము వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నామని ఆయన అన్నారు. పార్టీలో చేరిన ప్రధాన నాయకులు సుంకే శ్రీనివాసులు చిన్న హుస్సేన్ బసిరెడ్డి జయరాం రెడ్డి శేఖర్ రెడ్డి వీరయ్య సూర్యనారాయణ రెడ్డి చెన్నారెడ్డి వీరితోపాటు దాదాపు 100 కుటుంబాలు కొండా రామసుబ్బారెడ్డి నాయకత్వంలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హొండా రవి, పోలి రెడ్డి, పిరయ్య, దుగ్గిరెడ్డి, పోరుమామిళ్ల సర్పంచ్ యనమల సుధాకర్ పాల్గొన్నారు.

గ్రామాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలో ఉన్న గ్రామాలవారీగా సంక్రాంతి సంబరాలు ప్రజలు వైభవంగా పల్లె వాతావరణంలో బంధుమిత్రులతో పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. కుటుంబసభ్యులు బంధువులతో కొత్త అళు ళ్లతో పండుగను ఉదయం నాలుగు గంటల నుంచే భోగి మంటలతో పండుగను గ్రామాలలో వైభవంగా నిర్వహించు కున్నారు. కొత్తబట్టలు ధరించి కుటుంబసభ్యులతో పండుగను వైభవంగా నిర్వహించుకున్నారు. గ్రామాలల్లో ఊరేగింపులు కార్యక్రమాలను కుందేలు పార్వేటలు, యువతీ యువకులకు ఆటల పోటీలను నిర్వహిస్తారు.

భవన నిర్మాణ కార్మిక సంఘానికి స్థలం వితరణ:రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఏపీజే అబ్దుల్ కలాం భవన నిర్మాణ సంఘం కార్యాలయం ఏర్పాటుకు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి 7సెంట్ల స్థలం వితరణగా అందజేశారు. ఆదివారం చెన్నమరాజుపల్లె గ్రామ సమీపంలో ఏపీజే అబ్దుల్ కలాం భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికుల శ్రమను గుర్తించామని, ఎండ, వాన, గాలి అనక పనులు చేస్తున్నారని కొనిఆడారు. భవననిర్మాణ కార్మిక సంఘం నాయకులు కలిసి తమ కార్యాలయం ఏర్పాటుకోసం స్థలం అడిగారని తాను వెంటనే స్పందించి తన సొంత నిధులతో స్థలం కొనుగోలు చేసి భవననిర్మాణ కార్మికులకు అందిస్తున్నామని తెలిపారు. అలాగే రూ.5లక్షలు నిర్మాణానికి అందిస్తానని పేర్కొన్నారు. కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ భవననిర్మాణానికి తాను లక్ష రూపాయలు విరాళంగా ఇస్తానన్నారు. కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి లక్ష రూపాయలు ఇస్తానని సభాముఖంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, మున్సిపల్ చైర్మన్ బి.లక్ష్మీదేవి, కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, పిట్టాబాలాజి, ఏపీజే అబ్దుల్‌కలాం భవననిర్మాణ కార్మికసంఘం అధ్యక్షులు జి.రామాంజులరెడ్డి, గౌరవ అధ్యక్షులు చెన్నారెడ్డి, సెక్రటరీ వీరయ్య, ట్రెజరర్ ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

భోగిమంటల్లో భూ హక్కుల చట్టం, ఎస్మా ప్రతుల దగ్ధం

విశాలాంధ్ర-రాయచోటి:రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూహక్కుల చట్టంతోపాటు అంగన్వాడీలపై ప్రయోగిస్తామంటున్న ఎస్మా ప్రతులను ఆదివారం భోగిమంటల్లో వేసి ప్రజాసంఘాలు అంగన్వాడీలు ఉమ్మడిగా దగ్ధం చేశారు. జిల్లా కేంద్రం రాయచోటిలోని అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రజా సంఘాలు అంగన్వాడీలు ఉమ్మడిగా భోగి మంటలు వేసి అందులో భూహక్కుల చట్టాన్ని అమలు చేయడానికి తీసుకొచ్చిన జీవో 512 ను అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 2 ప్రతులను భోగి మంటలు వేసి దగ్ధం చేశారు. జగన్ ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రజా వ్యతిరేక చట్టాలను జీవోలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని జగన్ ప్రభుత్వం ఏ జీవో తీసుకొచ్చిన రాజ్యాంగ విరుద్ధమైనది గానే ఉన్నదని ఇలాంటివారు ప్రజాస్వామ్య దేశానికి పాలకులుగా పనికిరారని వారు విమర్శిం చారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం నాయకుడు రంగారెడ్డి సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు విశ్వనాథ నాయక్ భారత న్యాయవాదుల సంఘం కడప ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి. ఈశ్వర్ ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు పౌర హక్కుల సంఘం న్యాయవాది రెడ్డయ్య, రజక సంఘం నాయకులు శ్రీనివాసులు రమేష్ ఏపీ వడ్డెర విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి శంకర్ బంజారా సంఘం నాయ కులు శంకర్ నాయక్ జనసేన నాయకులు రామా శ్రీనివాస్ ఏఐటీయూసి జిల్లా కన్వీనర్ నాగేశ్వరి మండల కార్యదర్శి సుజాత అంగన్వాడీలు పాల్గొన్నారు.

సుగవాసిని సన్మానించిన పద్మనాభ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబును ఎగువ అబ్బవరం వాస్తవ్యులు బెంగుళూరులో నివసిస్తున్న ఛాయిస్ ఆప్షన్ ట్రైనింగ్ ట్రేడింగ్ ఇన్స్టిట్యూట్ యజమాని పద్మనాభ రెడ్డి అనుచరులు విచ్చేసి మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో నిత్యశివానందరెడ్డి, పసుపులేటి రామ కృష్ణ, సాంబ,బొజ్జా వెంకటరమణ పాల్గొన్నారు.

మారుతి పౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతిని పురస్కరించుకుని సమాజ సేవకులు గుది మారుతి పౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలు, యువతులకు ముగ్గుల పోటీలు జరిగాయి. పోటీల అనంతరం విజేతలకు గుది మారుతి పౌండేషన్ చేర్మన్ లిగుది మారుతి సతిమణి గుది మౌనీషా లి, బహుమ తులు అందచేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడు తూ రాయచోటి నియోజకవర్గ ప్రజలందరికి భోగి కనుమ శుభాకాంక్ష లు తెలియజేసారు, మాధవరం గ్రామంలో మా గుదె మారుతి పౌండేషన్ తరపున రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాల చేయడమే కాకుండా ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా సంతో షంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్ర మాలు చేపట్టతాము అని ఆమె అన్నారు, ఈ కార్యక్రమం లో హుస్సేన్, కసినేని మహేంద్ర, సతీష్, నరేష్, సునీల్ రాయల్,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

సంక్షేమంతో పాటు అభివృద్ధి జరగాలంటే టిడిపిని గెలిపించాలి: నల్లారి



విశాలాంధ్ర-పీలేరు: సాంప్రదాయమైన పండుగ సంక్రాంతి సుధూర ప్రాంతాలలో ఎక్కడ ఉన్నా కూడా కుటుంబం అంతా ఏకమై భోగి, సంక్రాంతి,కనుమ పండుగలు వైభవంగా ఆనందోత్సవాలతో జరుపు కుంటారని ఈ నేపథ్యంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా సంక్రాంతి శుభాకాంక్షలు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా మాట్లాడుతూ ఎన్నికలు 86 రోజులు మాత్రమే ఉన్నాయని వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకత ఎక్కువగా ఉందని, పీలేరు నియోజకవర్గంలో ఈనెల 24న చంద్రబాబు బహిరంగ సభను విజయవంతం చేసి జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో సంక్షేమంతో పాటు అభివృద్ధి జరగాలంటే టీడీపీతోనే సాధ్యమని పీలేరు నియోజ కవర్గ ప్రజలు టిడిపిని ఆదరించి గెలిపించాలని ఆయన ఆకాంక్షిం చారు. టిడిపి-జనసేన సంయుక్తంగా ప్రతి కార్యకర్త గ్రామీణ ప్రాంతం నుండి మండల నియోజకవర్గ స్థాయిలలో వీర సైని కుల పనిచేసి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యపరిచి టిడిపి గెలుపుకు కృషి చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు.

కార్మికులకు బట్టలు పంపిణీ చేసిన ఎంఎల్‌ఏ



విశాలాంధ్ర-రాయచోటి:సంక్రాంతి పండుగ సంబరాలతో కార్మికుల కుటుంబాలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాల తో వర్ధిల్లాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణములో 300మందికి పైగా మున్సిపల్ పారిశుధ్య, వాటర్ వర్క్స్ కార్మికులకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బట్టలను పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో కార్మికులకు బట్టలను మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష తో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి తమను కుటుంభ సభ్యులవలే గుర్తు పెట్టుకొని, గౌరవించి బట్టలు పంపిణీ చేయడం అభినందనీయమంటూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్,సాదిక్ అలీ,రౌనక్, కొలిమి చాన్ బాష, జాకీర్,ఫయాజ్ అహమ్మద్, అన్నా సలీం,జానం రవీంద్ర యాదవ్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడుగువ్వల బుజ్జిబాబు , పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, పట్టణ జె సి ఎస్ కన్వీనర్ నవరంగ్ నిస్సార్, మాజీ కో ఆప్షన్ జాఫర్ అలీ ఖాన్,కో ఆప్షన్ అయ్యావారు రెడ్డి,హజరత్ ఖాదర్ వలీ, సంజీవయ్య, ముదిరాజ్ యువసేన జిల్లా అధ్యక్షుడు విక్కీ దేవేంద్ర, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు కొత్తపల్లి ఇంతియాజ్ , మున్సిపల్ ఆర్ ఐ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

గోసెట్టి రవీంద్ర టీడీపీలో చేరిక

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు మునిసిపాలిటీ 19వ వార్డు కొత్తపల్లె గ్రామానికి చెందిన గోసెట్టి రవీంద్ర, రఘురామయ్య, బూసోల్ల రామయ్య, రవీంద్ర, శంకరయ్య, దస్తగిరి, పీరుసాబ్ తదితర వారి అనుచర వర్గం సుమారు 20 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీ లో మైదుకూరు టిడిపి ఇన్ చార్జీ మరియు మాజీ టిటిడి చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరడం జరిగినది. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మాపై నమ్మకం తో స్వచ్ఛందంగా ఏమి ఆశించకుండా పార్టీ లో చేరిన వారికి అన్నివిధాల ఆదుకొని, పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఇస్తానని అందరు కలసి పనిచేసి వచ్చే ఎన్నికల్లో కష్టపడి నా గెలుపుకు కృషిచేయాలని ఈ సందర్భంగా కోరడమైనది. కార్యక్రమంలో టౌన్ టిడిపి అధ్యక్షులు దాసరి బాబు, జనసేన ఇన్ ఛార్జ్ పందిటీ మల్హోత్రా, ధనపాల జగన్, బియన్, శ్రీనివాసులు, బిపి సుధ, కటారి క్రిష్ణ,అమీర్ భాష, తదితర నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

ఎంపి మిథున్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన గునిశెట్టి రమేష్

విశాలాంధ్ర – రైల్వేకోడూరు: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వైసిపి స్టేట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు గునిశెట్టి రమేష్ బాబు ఆదివారం ఉదయం ఆలయంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అనంతరం రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ డైనమిక్ లీడర్ సౌమ్యుడు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి నివాసానికి వెళ్లి పూలబొకే అందజేసి హృదయ పూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. 2024 లో విజయం మీదే మీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర–ఒంటిమిట్ట : రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కావాలన్నా పల్లెసీమలు పట్టు కొమ్మలు కావాలన్నా ప్రజలు ప్రశాంతంగా జీవించాలన్నా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, డెంటల్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాచపల్లె గ్రామంలో ఆయన రాక సందర్భంగా ఆయన అభిమానులు, టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేశారు. ఆయన రాక సందర్భంగా ఆయనకు పూలవర్షంతో పాటు బాణాసంచా పేలుళ్ళ, మేళతాళాలతో ఘనంగా బీసీ కాలనీ వాసులు స్వాగతం పలికారు. అనంతరం మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలోకి 100 కుటుంబాలను ఆయన అమృత హస్తాలతో కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి అయినప్పటి నుంచి అన్ని వ్యవస్థలను నాశనం చేశారని ఇసుక మాఫియా, మట్టి మాఫియా, శ్యాండ్ మాఫియా, మద్యం మాఫి యా ఇలా చెప్పుకుం టూ పోతే ఎన్నో అవినీతి పనులు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుం దన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని రాష్ట్రంలో తిరిగి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి ఎంతో అవసర మన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మౌలా, పిడుగు వెంకటశేషారెడ్డి, రామిరెడ్డి, నారాయణరెడ్డి, రాజారెడ్డి, అరవ సుబ్బారెడ్డి, ఖాజామొహిదీన్, జాకీర్ హుసేన్, అబ్దుల్లా, రెహాన్, ఖాదర్‌బాషా, సుల్తాన్, సుంకేసుల చౌడయ్య, పెద్ద ఎత్తున టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కోడి పందెం స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు

విశాలాంధ్ర – రైల్వేకోడూరు: మండలం రెడ్డివారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శివారు ప్రాంతాల్లోని రహస్య ప్రదేశంలో కోడిపందాలు ఆడుతున్నట్లు రహస్య సమాచారం అందుకున్న ఎస్ఐ-2 అగ్నూరు వెంకటేశ్వర్లు తమ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ పుష్పరాజ్, కానిస్టేబుల్స్ రాజేంద్ర, రాజశేఖర్, గంగాధర్, అనిల్, హెంం గార్డు ఆర్. రాజ శేఖర్ తదితరులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని వ్యూహాత్మకంగా మాటువేసి గాలింపు చర్యలు చేపట్టి కోడిపందేం స్థావరం చుట్టుముట్టి 6 మంది కోడిపందెం రాయుళ్లను పట్టుకుని వారి నుండి 3 పందెం పుంజులను,2 కత్తులు నగదు 16060 రూపాయలు స్వాదీనం చేసుకుని అరెస్టు చేసి కేసు నమోదు చేశామని ఎస్ఐ -2 ఆదివారం సాయంత్రం పాత్రికేయులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు, రాజంపేట డిఎస్పి వివి కె చైతన్య అదేశాల మేరకు రైల్వేకోడూరు,సిఐ టి మధుసూదన్ రెడ్డి అద్వర్యంలో అసాంఘిక కార్యకలాపాలపై ఆకస్మిక దాడులు చేశామన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మం డలంలో జూదం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వైభవంగా శ్రీరంగని కల్యాణం

విశాలాంధ్ర–పులివెందుల: పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని భోగి పండుగ నాడు శ్రీ రంగనాథ స్వామి, గోదాదేవి అమ్మవార్ల కళ్యాణం ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. స్వామివారి కల్యాణానికి పులివెందుల పట్టణానికి చెందిన అధ్యాపకులు శ్రీనివాసు లు మంజుల అలాగే వెంకటరామిరెడ్డి ,ఉమాదేవి దంపతుల సహకారంతో ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా గోదాదేవి ఆలయంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోదాదేవిఅమ్మ వారు శ్రీ రంగనాథ స్వామి వార్లను తన భక్తితో ఏ విధంగా వివాహమాడింది భక్తులకు వివరించారు. ఈ వేడుకకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కల్యాణో త్సవం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఈవో వెంకటరమణ ,శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు, ఆలయ సిబ్బంది, చల్లా వంశీయులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరులోని నంద్యాల రోడ్ లో ఉన్నటువంటి కోదండ రామస్వామి దేవాలయం ప్రాంగణంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర హాజరు కావడం జరిగింది. వచ్చినటువంటి హిందూ సోదరులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.వక్త ఆర్ఎస్ఎస్ జిల్లా సేవ ప్రముఖ సెట్టెం చెన్నయ్య మాట్లాడుతూ వ్యక్తి నిర్మాణం కోసం పండుగలకు సంక్రాంతి ఉత్సవం పేరుతో మనందరం కలిసామని మన పండుగలు దేవునికి ప్రతీకలుగా ఉన్నాయి దేని ఆధారంగా పండగలు చేసుకుంటున్నాం. పండుగ శాస్త్రీయత ఉందా లేదా భారతదేశంలో ఉండే పండుగలు అన్నిటిని గమనించండి ఇక్కడ హిందూ సమాజం చేసుకునే పండగలను గమనించండి హిందువుల ప్రతి పండగ ప్రకృతితో ముడిపడి ఉంది. ప్రకృతిలో ఉండే పంచభూతాలతో ముడిపడి ఉంది. ప్రతి పండుగ శాస్త్రీయత ఉంది ఏ పండుగనైనా తీసుకోండి అన్ని పండుగలు ఆయా సందర్భాలను బట్టి శాస్త్రీయత అంటే ఒక సైంటిఫిక్ కూడా ఒక సైంటిస్ట్ కూడా అవసరం వస్తుంది. అందులో ప్రధానమైన పండుగ రాష్ట్రీయ స్వయంసేవ సంఘ ఆర్ఎస్ఎస్ ఆరు పండుగలను జరుపుతుంది. హిందూ సామ్రాజ్య దినోత్సవం ఛత్రపతి శివాజీ పట్టాభిషేకం చేసిన రోజు, గురుపూజోత్సవం, రక్షాబంధన్ ,విజయదశమి, సంక్రాంతి,ఉగాది, గురుపూజోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. ప్రతి పండుగలో కూడా మార్పు ఉంటుంది అలాంటి మార్పు సంక్రాంతి రోజులు మనకు కలిగింది. ఎందుకంటే సూర్యభగవానుడు ప్రతి రాశిలోనూ ప్రవేశిస్తుంటారు. అందుకే 12 రాశులు ఉంటే 12 సంక్రాంతి ఎందుకు ఒక విశిష్ట స్థానాన్ని ఇచ్చాం మకర సంక్రాంతి అనేది సూర్యుడి ఇంతవరకు వెలుతురు తక్కువగా ఉంటుంది మకర సంక్రాంతి నుండి సూర్యుని కాంతి పెరుగుతుందని పాత పద్ధతులు వీడి కొత్తదనంలోకి స్వాగతం పలికే పండుగ సంక్రాంతి పండుగ అని తెలిపారు. అయోధ్య రామ మందిరం మన దేశానికి ఒక గర్వ కారణం నా భారతదేశం ఇంత ఘన కీర్తి చెందిన భారతదేశం కేవలం వందల వేల సంఖ్యలో వచ్చిన పరాయి వాళ్ళ కింద దాసోహం అయింది. దీనికి కారణం ఏమిటి అని వెతికే పనిలో పడ్డారు ఒక సంఘటన శక్తిని తయారు అయింది ఆర్ఎస్ఎస్ ను విస్తరించ గలిగాడు. ఆ రోజుల్లో ప్రయాణ సౌకర్యాలు లేదు ప్రతి ఊరికి తీసుకెళ్లి శాఖలు నడిపి ఈరోజు సంస్థలకు ఈ స్థితికి ఎంత స్థాయికి ఎదిగిందో మరి సంఘం ఏం చేస్తుంది ఈరోజు? హిందూ సగం చైతన్యం చేయడానికి ఒక ఆర్ఎస్ఎస్ ఉంది చాలా సంఘాలు ఉన్నాయి చాలా మఠాలు ఉన్నాయి చాలా శక్తి పీఠాలు ఉన్నాయి ఇవన్నీ మనం ఆలోచించుకోవాలి ఎవరు వేటి కోసం పనిచేస్తున్నారు అన్నది హిందువులు గమనించాలి. హిందూ సమాజం సంఘటన కాకపోవడానికి ఐక్యత లేకపోవడం ఈ దేశాన్ని పరాయి దేశస్థులు వేల సంవత్సరాల నుంచి దాడులు చేయడానికి ప్రధాన కారకులు ఎవరు హిందువులు ఇది మనం మర్చిపోయాం ఈరోజు బయటికి వస్తున్న నేను హిందువు అని చెప్పుకోవడానికి కూడా ఆ పేరు బయటకు చెప్పాలని కూడా వాళ్ళల్లో ఎందుకో తెలియదు అది నామోషీగా ఒకసారి సంఘం యొక్క ఆవిర్భావం దేనికి ఏర్పడిందని తెలుసుకుందాం. అనాదిగా కొన్ని వేల సంవత్సరాలు నుండి లక్షల సంవత్సరాలు నుండి భారతదేశం సకల సంపదలతోటి ప్రపంచానికి ఆధ్యాత్మిక పంచిన దేశం ప్రపంచానికి వేదాలను తొలి గ్రంథాలుగా ప్రపంచానికి జ్ఞానమిచ్చిన పెట్టిన భారతదేశంలో మనలో మాణిక్యాలు రత్నాలు వజ్ర వైఢూర్యాలు సంవత్సరాల క్రితం శ్రీకృష్ణదేవరాయల పరిపాలన కాలంలో వీధి వీధిలో రత్న వైఢూర్యాలు రాశులుగా పోసుకుని అమ్ముకునేవారు. ఈ విషయాలు మనకు అర్థం కావాలి. ప్రపంచ దేశాలు ఏవైనా గమనించండి ప్రపంచంలో అనేక దేశాలు కేవలం వందల సంవత్సరాల జరిగితే ఆ దేశం మొత్తం నాగరికత స్వరూపాలే లేకుండా పోయాయి. అందులో ఎన్నెన్నో ప్రసిద్ధిగాంచిన నాగరికతలను కూడా కలిసిపోయాయి అంటే అది భారతదేశం అయినప్పటికీ కూడా మన యొక్క సంస్కృతి హిందూ సమాజం ఏది ఏ శక్తి ఉంది దీనివల్ల కేవలం ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు ఇంకా కాలేదు పూర్తిగా మరి గతంలో ఏ శక్తుల్లో ఈ యొక్క సంస్కృతిని అడ్డుకున్నాయి. ఈ ధర్మాన్ని కాకపోకుండా సాక్షాత్తు భగవంతుడు జన్మించిన తిరుగాడిన దేశం భారతదేశం అంతా కూడా భారత దేశంలో అందుకే మనకు ఇన్ని రకాల పండుగలు అలాగే కోలాటం రకరకాల విషయాలు మనం తీసుకున్నట్లయితే ఇవన్నీ కూడా హిందూ సమాజాన్ని నిలబెట్టగలిగా ఇన్ని రోజులు హిందూ సమాజం అనేక రూపాల్లో కలపగలిగింది. అందుకే ఇన్ని సంవత్సరాలు అయినా కూడా అనేక దాడులు జరిగినా కూడా ఈ హిందూ సమాజం ఇంకా నిలిచి ఉంది దాడి చేసి ఈ భారత దేశంలో ఉండే సనాతన ధర్మాన్ని నాశనం చేయాలని ఇక్కడ ఉండే దేవాలయం తల్లిగా భావించే గోమాతను చంపి ఆ యొక్క రక్తాన్ని దేవాలయాలు చల్లడం అక్కడ ఉండే విగ్రహాలను మరి హిందూ సమాజం బలంగా స్వతంత్ర పోరాటంలో అనేకమంది స్వాతంత్రకోసంపోరాడుతున్నారు. ఇదంతా మనం గమనిస్తూనే ఉండాలి. మన అన్న వాళ్ళను మనం మనమే తుంగలోకి ఒక్కకూడదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మాచనూరు సుబ్బరాయుడు మైదుకూరు కండ కార్యవాహ పాశం అనిల్ ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు హిందూ బంధువులు పాల్గొనడం జరిగింది.

పల్లె సీమల్లో కనిపించని సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సంక్రాంతి పండుగ వస్తోందంటే చాలు కొత్త ధాన్యాలు,కోడి పందాలు, బావలను ఆట పట్టించే కొంటె మరదళ్లతో అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణం నిండుకొని రంగవల్లుల తో ముస్తాబయ్యే పల్లె సీమలు 2024 లో మచ్చుకైనా కనిపించలేదు. సంక్రాంతి పండుగ మసక బారింది. ప్రకృతి వైపరీత్యాలతో రైతులు అప్పుల పాలయ్యా రు.సాంప్రదాయ బద్ధంగా జరగవలసిన సంక్రాంతి పండుగ మొక్కుబడిగా మారింది.సంక్రాంతి పండుగ సమయానికి ధాన్యపు రాసులతో కళకళాడే పంట పొలాలు తెగుళ్ళతో, అకాల వర్షాలతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. అరకొర పండిన బొప్పాయి,అరటి, మామిడి పంటలకు గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోయారు. సంక్రాంతికి వారం రోజుల ముందు నుండే పల్లె సీమల్లో కొత్త బట్టలు కొనుగోలు చేయడం,పిండి వంటలు తయారు చేయడం కనిపించేది. అనంతరం పండుగ రోజు రాత్రి నుంచే ముంగిళ్లలో రంగు రంగుల ముగ్గులు, గొబ్బెమ్మలపై గుమ్మడి పూలు పెట్టడం, గంగిరెద్దుల కోలాహలం, హరిదాసుల కీర్తనలు,కాటిపాపర్ల సంచారం,గొబ్బిళ్ల పాటలు వంటి సాంస్కృతిక కార్యక్రమా లు నిర్వహణ జోరు కనిపించేది.ప్రస్తుత సంక్రాంతి పండుగ సమయంలో ఇటువంటి కార్యక్రమాల సంఖ్య కనిపించక పోవడం గమనార్హం.

వైసీపీ పాలనలో సమస్యలతో ప్రజలు సతమతం: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో చేతగాని ప్రభుత్వం వల్ల ఎక్కడ చూసినా ధర్నాలు, దీక్షలు పరిపాలన మొత్తం అస్తవ్యస్తంగా మారిందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు, రెడ్డి తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ ఇన్చార్జ్ మాధవి రెడ్డిలు అన్నారు. ఆదివారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఉదయాన్నే భోగి మంటలలో ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా వ్యతిరేక జీవోలను భోగి మంటల్లో వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతకాని ప్రభుత్వం వల్ల ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఎక్కడ చూసినా ధర్నాలు నిరాహార దీక్షలతో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందన్నారు. రాష్ట్రంలో దళితులపై దాడులు బీసీలపై దాడులు భూ ఆక్రమ ణలు మితిమీరిపోయాయన్నారు. కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్ రెడ్డి, నగర అధ్యక్షులు సానపురెడ్డి శివ కొండారెడ్డి ,రవిశంకర్ రెడ్డి, జియావుద్దీన్,రెడ్డయ్య యాదవ్,సుబ్బరాయుడు యాదవ్, యాదగిరి రాంప్రసాద్, వెంకటేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు అంజన్న పారువేట ఉత్సవం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సంక్రాంతి పర్వ దిన కనుమ రోజు ను పురస్కరిం చుకొని మంగళ వారం సాయంత్రం స్థానిక మార్కెట్ యార్డు ప్రాంగణంలో నడిఊరు శ్రీ రామాలయ కమిటీ ఆధ్వర్యంలో పారువేట ఉత్సవం జరుగనుంది. తొలుత రామాలయం వద్ద నుండి శ్రీ అభయాంజనేయస్వామి నాలుగురోడ్ల కూడలి మీదుగా ఉత్సవ వాహనంపై ఊరేగుతూ మార్కెట్ యార్డు చేరుకుంటారు. కొన్ని గంటల పాటు అక్కడ స్వామి వారు కొలువుదీరి భక్తుల పూజలను అందుకుంటారు. ఈ సందర్భంగా పండరి భజన, కోలాట నృత్యాలు నిర్వహిస్తారు. అనంతరం రాత్రి నడిఊరిలో చెక్కభజన నృత్యాల మధ్య స్వామి వారి గ్రామోత్సవం వైభవంగా జరుగనుంది. అభయాంజనేయస్వామి పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయమిస్తారు. ఆయా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేం దుకు ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ యాంజనే యస్వామి కృపకు పాత్రులు కావాలని సూచించారు.

ఉచిత మినరల్ వాటర్ అందించడం అభినందనీయం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటి: చిన్నమండెం మండలం లోని పడమటికొన గ్రామం బోరెడ్డిగారిపల్లె, వండాడి, కదిరివాండ్లపల్లె లలో వైఎస్ఆర్ ఫౌండేషన్ (అమెరికా) మరియు చింతం వెంకట్రామిరెడ్డి (అమెరికా) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ల ప్రారంభంలో పాల్గొన్న ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డి లు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ ఫౌండేషన్ (అమెరికా)-కీ శే శ్రీమతి చింతం నాగులమ్మ మరియు శ్రీ నారాయణరెడ్డి (మాజీ వైస్ ఎంపిపి) జ్ఞాపకార్థంగా డా ప్రేమ్ సాగర్ రెడ్డి(అమెరికా) , వెంకట్రామిరెడ్డి (అమెరికా) మరియు చింతం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ అందించడం అభినందనీయమని తెలిపారు. బోరెడ్డిగారిపల్లెలో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆదివారం సీని యర్ నాయకులు ఆనందరెడ్డి తో కలసి ప్రారంభించారు. వండాడి, కదిరివాండ్లపల్లె లలో వైఎస్ ఆర్ ఫౌండేషన్ (అమెరికా) మరియు సర్పంచ్ ముసల్ రెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటుచేసి న ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ లను సీనియర్ నాయకులు రంగారెడ్డి, సర్పంచ్ ముసల్ రెడ్డి లతో కలసి శ్రీకాంత్ రెడ్డి, దేవనాధ రెడ్డి లు ప్రారంబించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి, దేవనాధ రెడ్డి లు వైఎస్ఆర్ ఫౌండేషన్ (అమెరికా) మరియు సర్పంచ్ ముసల్ రెడ్డి కుటుంబ సభ్యులు అందిస్తున్న సేవలను వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపి నాయకులు బాబురెడ్డి, మండిపల్లె శివారెడ్డి,వైఎస్ఎంపిపి ఎజాస్ అలీఖాన్, సర్పంచులు నజీర్ అహమ్మద్, ఎంపిటిసిలు గంగుల య్య, రమేష్ బాబు, , నాయకులు యేహియా ఖాన్, రామచంద్రా రెడ్డి, రాజారెడ్డి,బిసి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రెడ్డి వర ప్రసాద్,భూషణ్ రెడ్డి, ధనంజయ రెడ్డి,ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: నేడు సంక్రాంతి సంబరాలలో భాగంగా క్రికెట్ టోర్న మెంట్ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరై క్రికెట్ టోర్నమెంట్ను గుది మారుతి పౌండేషన్ చైర్మన్ కుమారుడు గుది మౌద్విక్, దేవేంద్ర రెడ్డి ప్రారం భించారు. ఈసందర్భంగా గుది మారుతి పౌండేషన్ చైర్మన్ కుమారుడు గుది మౌద్విక్, దేవేంద్ర రెడ్డి మాట్లాడుతు యువత ఉత్సాహంతో క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొని ప్రతిభ కనపరచడం అభినం దనీయమని,క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఏర్పడుతుం దన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతి క్రీడాకారుడు కీలక పాత్ర పోషించాలని క్రీడాకారులను ఉద్దేశించి గుది మారుతి పౌండేషన్ చైర్మన్ కుమారుడు గుది మౌద్విక్, దేవేంద్ర రెడ్డి ప్రసంగించారు. ఈకార్యక్ర మంలో గజ ,జ్ఞానేంద్ర రెడ్డి , మద్దిపట్ల శేఖర్ వెంకట్రా ప్రసాద్, దేరంగుల అనిల్ ,ఆమరేశ్వర రెడ్డి ,అనిల్ ,శ్రీను వాసులు,రెడ్డయ్య సుజికి, నవీన్, మోహన్, పాల్గొన్నారు.

సుబ్బయ్యనాయుడుకి చమర్తి ఘన నివాళి

విశాలాంధ్ర-సుండుపల్లె : సుండుపల్లి మండల పరిధిలో గడ్డమీదపల్లి టిడిపి నాయకులు పోలినేని సుబ్బయ్య నాయుడు ఆదివారం పెద్దకర్మకు హాజరై చిత్రపటానికి రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు పూలమాలలు వేసి ఘన నివా ళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కల్లె రెడ్డప్ప. మాజీ ఎంపిటిసి మోహన్ బాబు నాయుడు. మాజీ ఎంపిటీసీ గురుస్వామి నాయుడు. రాజగోపాల్ నాయు డు. నాగార్జున. రాజానాయుడు. నాగార్జున. నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

అలరించిన నృత్య ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని శిల్పారామంలో ఆదివారం పరిపాలనాధికారి సుధాకర్, సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. సంక్రాంతి సంబరాలు కార్యక్రమాలల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా తొలిరోజు నిర్వహించిన ముగ్గు ల పోటీలకు మహిళల నుంచి విశేష స్పందన లభిం చింది. ఈ కార్యక్రమాలల్లో భాగంగా పట్టణంలోని యువరాజా డ్యాన్స్ అకాడమి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో నృత్య శిక్షకులు రాజా, ప్రభాకర్ విల్లాస్ ప్రభాకర్రెడ్డి, స్నేహితఅమృతహస్తం సేవా సమితి రాజు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలకు విశేష స్పందన : సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని శిల్పారామంలో ఆదివా రం ప్రభాకర్ విల్లాస్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. పండుగ సంర్బంగా సంస్కృతి సంప్రదాయా లను ప్రతిబించించే విధంగా తీర్చిదిద్దిన రంగవల్లులను బహుమతులకు ఎంపిక చేశారు. ఈ పోటీల్లో అంజన ప్రథమ స్థానం, యేర్వ నాగలక్ష్మి ద్వితీయ స్థానం అలాగే లోకిత తృతీయ స్థానంలో నిలిచారు. వీరితో పాటు పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమ తులను అందజేస్తామని సుధాకర్ తెలిపారు. ఈ పోటీ లకు న్యాయ నిర్ణేతలుగా అరుణ, గంగాదేవి, లావణ్యలు వ్యవహరించారు. విజేతలకు సోమవారం బహుమతు లను అందజేస్తామని సుధాకర్ వెల్లడించారు.

పత్రికులస్థుల సంక్షేమం కోసం కృషి: సునిల్కుమార్

విశాలాంధ్ర-పులివెందుల: రాష్ట్ర వ్యాప్తంగా పత్రికుల స్థుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆంధ్ర ప్రదేశ్ పత్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ పేర్కొన్నారు. పత్రా సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ,అధ్యక్షులు ,అలాగే రాష్ట్ర సంఘం నాయకులకు,వివిధ జిల్లా సంఘాల నాయకుల కు అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టువంటి పత్రా కులస్థులకు బంధువులకు ప్రతి ఒక్కరికీ పేరు పేరున ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలి పారు. సునిల్ మాట్లాడుతూ సంక్రాంతి అనగా ఉభయ తెలుగు రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా గ్రామసీమలకు కొత్త శోభను తీసుకువచ్చే పర్వదినమన్నారు. ఈ నెల 19 వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపట్టిం దని కావున పత్రా కులస్థులం దరూ పత్రా కులమని కుల గణనలో నమోదు చేసుకోవాలని కోరారు.

కార్మికుల సంక్షేమమే టిడిపి ధ్యేయం

విశాలాంధ్ర -రాజంపేట : మొదటి నుంచి కార్మికులు, కర్షకులకు అండగా ఉంటూ, వారి సంక్షేమమే తెలుగు దేశం పార్టీ ధ్యేయంగా కట్టుబడి ఉందని రాజంపేట నియోజకవర్గ టీడీపీ నేత మేడా విజయ శేఖర్ రెడ్డి వ్యాఖ్యానించారు. గత కొంతకాలంగా సమస్యల సాధన కోసం పారిశుధ్య కార్మికులు సమ్మె బాట పట్టి ప్రస్తుతం సమ్మె తాత్కాలిక వాయిదా వేసి విధులలో ఉంటున్న పారిశుధ్య కార్మికులకు ఆదివారం మేడా విజయ శేఖర్ రెడ్డి తన కార్యాలయంలో బియ్యం బస్తాలుతో పాటు సంక్రాంతి పర్వ దినానికి సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. సుమారు 95 మంది కార్మికులకు ఈ సందర్భంగా నిత్యావసర వస్తువులు అందజేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కొఅకు టీడీపీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో మునిసిపల్ కార్మికులకు రూ 6 వేలు వేతనం పెంపుదల చేయడం జరిగిందని, మరలా రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని, తమ ప్రభుత్వం రాగానే మునిసిపల్ కార్మికుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట తెలుగు యువత పట్టణ అధ్యక్షులు రాము యాదవ్, తెలుగు యువత ఉపాధ్యక్షులు, చేవపల్లి హరీష్ కుమార్, మైనార్టీ నాయకులు అల్లి, షేక్ అమిత్, టిడిపి దళిత నాయకులు సాతపల్లి వెంకీ, టిడిపి సీనియర్ నాయకులు చింతగింజల సుబ్రమణ్యం (వ్యాపారవేత్త), చేపూరి బాలఆంజనేయులు, పుత్త ఎల్లయ్య, గువ్వల హరిప్రసాద్, గుగ్గిళ్ళ సుబ్బరాయుడు, ఆముదాల నరసింహులు, ఆముదాల రామస్వామి, సింగంశెట్టి బాబు, ఎల్లంరాజు పల్లి శ్రీనివాసులరెడ్డి, టిడిపి దళిత నాయ కులు మంగళపూరి కొండయ్య, నాయకులు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

మిట్స్ కళాశాలలో భోగి సంబరాలు

విశాలాంధ్ర-మదనపల్లి :మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లిలో కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి ఆధ్వర్యంలో కళాశాల నందు భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. భోగి మంట వేసి హిందూ మత విశ్వాసాల ప్రకారం, సూర్య భగవానుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే సమయాన్ని 'మకర సంక్రాంతి' అని ఈ పండుగకు సరిగ్గా ఒక రోజు ముందు 'భోగి' పండుగను జరుపుకుంటారు అని కరెస్పాండెంట్ డాక్టర్ యెన్ విజయ భాస్కర్ చౌదరి అన్నారు. ఈ పవిత్రమైన రోజున తెల్లవారుజామునే నిద్ర లేచి భోగి మంటలు వేస్తారన్న విషయం మనందరికీ తెలిసిందే నని, ఈ సందర్భంగా విద్యార్థుకు, వారి తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో ఆర్ ఆర్ ఆర్ అకాడమీ ప్రెసిడెంట్ ద్వారకానాథ్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జూదం, కోడిపందెం ఆడుతున్న 17 మంది అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లి :ఒక చోట జూదం మరొకచోట కోడిపందెం ఆడుతున్న 17 మందిని వేరువేరు ప్రాంతాల్లో మదనపల్లి తాలూకా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి తాలూకా సిఐ ఎన్ శేఖర్, ఎస్ఐ రవికుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి మండలం బసిలికొండ పంచాయితీ రామాచార్లపల్లికి సమీపంలోని గంగన్న గారి పల్లి వద్ద పెద్ద ఎత్తున జూదం ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద 7450 నగదు సీజ్ చేసి నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్సై సీఐలు తెలిపారు, పసినికొండ పశువుల ఆసుపత్రి దగ్గర కోడిపందెం ఆడుతున్న పదిమందిని అరెస్టు చేసి 7500 నగదును సీజ్ చేసినట్లు సీఐ ఎం శేఖర్ ఎస్ఐ రవికుమార్ తెలిపారు. పట్టుబడిన జ్యోతులను పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి విచారణ అనంతరం వారిపై ఏపీ గేమింగ్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.

రాజ్యాధికారం సాధిస్తేనే బడుగు బలహీన వర్గాలకు భవిష్యత్తు

రాజకీయ పార్టీ లు మరెంతో కాలం బడుగు బలహీన వర్గాలను మోసం చేయలేవు

అన్ని ఎన్నికల్లో ను స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికల సంగ్రామంలో నిలబడతాం

ఆంధ్రప్రదేశ్ బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు బోడెం రాజశేఖర్

విశాలాంధ్ర-మదనపల్లి :రాష్ట్ర, నియోజకవర్గం ప్రజలకు ఆంధ్రప్రదేశ్ బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు బోడెం రాజశేఖర్ సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు అధికంగా వున్నామదనపల్లి నియోజకవర్గంలో ఏ రాజకీయ పార్టీ కూడ గుర్తించి స్థానం కల్పించలేదన్నారు. నేడు ఆర్థికంగా బలంగా వున్న వారికి, అండ దండలు వున్న వారికి మాత్రమే అన్ని పార్టీలు పట్టం కడుతున్నాయన్నారు. సంఘసంస్కర్తలు, యువత, మేధావులు, విద్యావంతులను పక్కదో పటిస్తున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో బీసీ హక్కుల పోరాట సమితి నేరుగా ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీ చేసేందుకు సిద్ధమవు తొందని ప్రకటించారు. ఉచిత పథకాలను ఎరగా చూపి మరెంతో కాలం బడుగు బలహీన వర్గాలను మోసం చేయలేరని హితవు పలికారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం అవసరం ఉందని చాటుతూ అవగాహన సదస్సు ల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురానున్నమని పేర్కొన్నారు. రాజ్యాధికారం సాధిస్తేనే బడుగు బలహీనవర్గాల భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఇందులో భాగంగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే ల తో పాటు భవిష్యత్తు లో స్థానిక సంస్థల ఎన్నికల్లోను పోటీ చేయడానికి తమ అభ్యర్థులు ముందుంటారని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఇది వరకే అన్ని ప్రజా సంఘాలు, బడుగు బలహీన దళిత సామజిక వర్గాలతో పాటు ఉద్యమ నాయకులతో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. తమతో సహకరించే పార్టీలకు తాము సహకారం అందిస్తామని లేని పక్షంలో తమ అభ్యర్థులను స్వతంత్ర అభ్యర్థులు గా ఎన్నికల సంగ్రామం లో నిలువుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులునాగినేని గోవిందు, ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి బోమ్మన పల్లి లక్ష్మన్న, నాయకులు వైవీ శేఖర్ నాయుడు, కొత్తూరు చిన రెడ్డెప్ప, అమానుల్లా, రామకృష్ణ, నారాయణ స్వామి, చంద్రయ్య, నాగేంద్ర, మల్లికార్జున, ఖాదర్ వల్లి, వెంకటరమణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కలికిరిలో కర్ణాటక టూవీలర్ చోరీ బండ్లు భారీగా విక్రయాలు

విశాలాంధ్ర-కలికిరి: కలికిరి మండల పరిధిలో భారీగా కర్ణాటక టూవీలర్ చోరీ బండ్లు విక్రయాలు జరిగినాయి , కలికిరి పోలీసు వారి సహాయంతో దొంగ బండ్లు విక్రయాలు అరికట్టడం జరిగింది . కలికిరి ఇందిరమ్మ కాలనీ వసి పెయింటింగ్ పనిచేసుకునే అతను దాదాపు 67 టూ వీలర్లు కర్ణాటక రిజిస్ట్రేషన్ తో ఉన్న టూవీలర్లను కలికిరిలో విక్రయాలు జరిపినడు కర్ణాటక పోలీసులు వీటిపై దృష్టి సాధించి కేసు నమోదు చేసి విచారించి కలికిరి ఇందిరమ్మ కాలనీకి చెందిన అతనిని పట్టుకొని 29 టూవీలర్లను కర్ణాటక పోలీసులు స్వాధీనపరుచుకున్నారు జరిగింది . పెయింటర్ ఫయాజ్ ఒక్కొక్క బండిని 15000 నుంచి 20వేల వరకు విక్రయాలు జరిగినాయి కలికిరి మండలంలో కర్ణాటక మరియు ఇతర రాష్ట్రాలు రిజిస్ట్రేషన్ ఉన్న బండ్లను కొనుగోలు చేసేముందు జాగ్రత్తగా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా లేవా లేని వాటిని కొనకూడదని కలికిరి ఎస్సై రహీముల్లా తెలిపారు ప్రజలంతా దొంగ బండ్లు ఎక్కువగా చలామణి అవుతున్నాయి కాబట్టి అప్రమత్తంగా ఉండాలని కోరారు.

18న బాపట్లలో వీసీకే పార్టీ సదస్సు

- బూత్ కమిటీల ఏర్పాటుపై ఇంచార్జిలకు శిక్షణ

విశాలాంధ్ర-మదనపల్లి : రాబోయే ఎన్నికల్లో వీసీకే పార్టీ అభ్యర్థులు అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు పోటీ చేస్తున్న నేపథ్యంలో, బూత్ లెవల్ కమిటీల ఏర్పాటు, వారి పని యొక్క విధానంపై నియోజకవర్గ ఇంచార్జిలకు శిక్షణ ఇచ్చేందుకు ఈనెల 18వ తేదిన బాపట్లలో అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ నేడొక ప్రకటనలో తెలియజేశారు. వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తోల్ తిరుమావళవన్ ఆదేశాల మేరకు చెన్నైలోని వీసీకే పార్టీ కేంద్ర కార్యాలయంలో, నిన్న - ఈరోజు రెండ్రోజుల పాటు హై లెవల్ కమిటీ మీటింగ్ జరిగిందని, వీసీకే పార్టీ చెంగల్ పట్టు ఎమ్మెల్యే బాబు, సెంట్రల్ ఆఫీస్ సెక్రటరీ బాలసింగం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.జె. విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి యు. గణపతి తదితరులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈసమావేశంలో ఆంధ్రప్రదేశ్ లో వీసీకే పార్టీ పోటీ చేయబోతున్న 6 పార్లమెంటు, 50 అసెంబ్లీ నియోజకవర్గాలతో తొలి జాబితా రూపొందించి, వాటికి ఇంచార్జిలను నియమించినట్లు తెలిపారు. తొలి జాబితాలో ఎంపిక చేసిన 6 పార్లమెంటు, 50 అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జిలకు బాపట్లలో "బూత్ లెవల్ కమిటీల ఏర్పాటు - వారి పని విధానం"పై ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు వీసీకే పార్టీ చెంగల్ పట్టు ఎమ్మెల్యే బాబు, సెంట్రల్ ఆఫీస్ సెక్రటరీ బాలసింగంలు హాజరౌతున్నట్లు శివప్రసాద్ తెలిపారు.

మామిడి తోటల్లో పచ్చి రొట్ట ఎరువులు

విశాలాంధ్ర-పీలేరు:అన్నమయ్య జిల్లా లో వ్యవసాయ సాగు విస్తీర్ణం లక్ష ఎకరాల్లో ఉంటే దాంతో సమానంగా డెబ్బై వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. ఇందులో ప్రధానంగా బొప్పాయి 3500 హెక్టార్లలో , అరటి 6000 హెక్టార్లలో, నిమ్మతోటలు 1000 హెక్టార్లలో, జామున్ 750 హెక్టార్లలో, దానిమ్మ700 హెక్టార్లలో,ఇతరపంటలైన ఉసిరి,సీతాఫలం, ఖర్జురము, జామ, దోస, ఖర్భుజా, సపోటా, ఆరంజ్ మొదలైనవి సాగవు తున్నాయి. పండ్లలో రారాజు అయినా మామిడి మాత్రము గరిష్టంగా 32,000 హెక్టార్లలో రైతులు సాగుచేస్తున్నారు సాధారణంగా రైతులు పంట వేసే ముందు పంట దిగుబడి కోసం ఎన్నో ఎరువులు వేస్తుంటారు. ఈ విధంగా అధిక పంట దిగుబడి పొందడానికి ఎక్కువగా రసాయన ఎరువులను ఉపయోగించడం వల్ల పంట దిగుబడి క్రమంగా తగ్గిపోతుంది. ఇందుకు గల కారణం అధిక రసాయన ఎరువులు ఉపయోగించడం వల్ల నేల సారవంతం కోల్పోయి క్రమంగా పంట దిగుబడి తగ్గుతుంది.ఈ క్రమంలోనే రైతులు తక్కువ ఖర్చుతో అధిక లాభాలను పొందటానికి పచ్చిరొట్టల ఎరువులు ఎంతో అనువైనదని చెప్పవచ్చు.ఈ విధంగా పచ్చిరొట్ట ఎరువులు భూమిలో వేయడం వల్ల భూమి సారవంతం అవ్వడమే కాకుండా కలుపు మొక్కలను నిర్వహిస్తూ రైతులకు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని అందిస్తుంది.ముఖ్యంగా మామిడి పంటను సాగు చేసే రైతులు కాయల కోత అనంతరం 20 రోజులు విశ్రాంతినిచ్చి కొమ్మ కత్తిరింపుల అనంతరం అనుకూలమైన వాతావరణం అనగా వర్షం పడిన తరువాత పచ్చ రొట్ట ఎరువులు చల్లుకోవాలి ..ఈ పచ్చ రొట్టెను సాగు చేసి నెలన్నర రోజుల తర్వాత భూమిలో కలియ దున్నటం వల్ల భూమి ఎంతో సారవంతం అవుతుంది.ఎకరాకు 12-14 కిలోల విత్తనాలను పొలంలో చల్లుకోవాలి. 50 నుంచి 55 రోజులలోగా ఈ పంటను భూమిలో కలియదున్నాలి. ఈ విధంగా చేయటం వల్ల సేంద్రియ ఎరువులు అందులో ఉన్నటువంటి పోషకాలు మొక్కకు సరైన మోతాదులో అందుతాయి. అంతే కాకుండా కలుపు మొక్కల ఉధృతి కూడా తగ్గుతుంది.జనుము, జీలుగ, సిమ జీలుగ, పిల్లి పెసర, నీలి, అడవి నీలి (వెంపలి) వంటి వాటిని పచ్చి రొట్ట ఎరువుగా వాడుకోవచ్చు.

పచ్చి రొట్ట పంటల గుణ గణాలు: జీలుగ, సీమ జీలుగ: క్షార గుణం గల భూములు అంటే చౌడు భూముల్లో వేస్తారు. ఎకరానికి 10 నుండి 12 కిలోల విత్తనం ఇసుకతో కలిపి చల్లడంతో పొలం అంతా సమంగా పడుతుంది. దీనిని పూతదశలో కలియదున్ని ఎకరానికి 9నుండి10టన్నుల పచ్చి రొట్ట లభిస్తుంది.

కట్టె జనుము :అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చు. పచ్చి రొట్ట గా, పశువుల మేతగా ఉపయోగించ వచ్చు. ఎకరానికి 12 నుండి 15 కిలోల విత్తనం చల్లుకోవాలి. ఎకరానికి 5 నుండి 6 టన్నుల పచ్చి రొట్ట లభిస్తుంది.

పిల్లి పెసర :దీనిని తేలిక, బరువైన నేలల్లో సాగు చేయవచ్చు. చౌడు భూముల్లో సాగుకు పనికి రాదు. ఎకరానికి 6 నుండి 8 కిలోల విత్తనం అవసరం. ఎకరానికి 3 నుండి 4 టన్నుల పచ్చి రొట్ట లభిస్తుంది.

నీలి, వెంపలి :ఇవి చాలా ప్రదేశాల్లో కలుపు మొక్కలుగా కనపడతాయి. వీటిని పచ్చి రొట్ట ఎరువులు గా వాడుకోవచ్చు . ఎకరాకు 8 నుండి 10 కిలోల విత్తనం సరిపోతుంది. అన్ని రకాల నేలల్లో వేసుకోవచ్చు

పచ్చి రొట్ట ఎరువు వలన ఉపయోగాలు: 1. పచ్చిరొట్ట పంటను పెంచడం వలన భూమిలో సేంద్రీయ పదార్థాలను పెంచుతోంది. దీనివలన భూమిలో నీటిని నిల్వ చేసుకునే స్వభావం పెరిగి భూభౌతిక ,రసాయనిక గుణములలో మార్పు తెచ్చుటకు దోహద పడుతోంది.

2.పచ్చి రొట్టె పంటలో సేంద్రియ పదార్థం ఎక్కువగా ఉండటం వలన సూక్ష్మజీవులు విస్తారంగా వృద్ధిచెంది.భూసార ప్రక్రియను త్వరితంగా పెంపొందిస్తాయి.

3.చార భూములలో అనగా సమస్యాత్మక భూములలో పచ్చిరొట్ట ఎరువులు వాడడం వలన చౌడు విరిగి మొక్కకు మంచి పోషకాలు అందించడానికి దోహదపడుతుంది.

4. రకరకాల పోషకాలను నాలుగు నుండి ఆరు వారాల లోపు స్థిరీకరించి మొక్కలకు లభ్యం కాని పోషకాలను కూడా అందించడం జరుగుతోంది.

5. నేలకోతను అరికట్టి ఉష్ణోగ్రతను అదుపులో ఉంచి రసాయనిక ఎరువుల మోతాదు కొంత వరకు తగ్గించి, నాణ్యమైన పంట పండించుకోవచ్చు.

6. మొక్కల వేరు వ్యవస్థ కు కావలసిన నత్రజని, ఆమ్లజని నీ అందుబాటులో ఉంచుతోంది.

7. జింకు,ఇతర సూక్ష్మ పోషక పదార్థాలలో లోపాలు సవరించబడతాయి

8. పచ్చి రొట్టె ఎరువులు పండించిన నేలలలో వేసిన పంటలు 15 శాతం వరకు దిగుబడి ఎక్కువగా ఉంటుంది మరియు నాణ్యత మెరుగ్గా ఉంటుంది.

జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బోధిషా

గత సంవత్సరం మామిడి పంట అనుభవాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశ్యాలో జిల్లా అధికారులను ఈఏడాది మొదటి నుండి మామిడి రైతులకు ఒకేసారి యాజమాన్య పద్ధతులపై అవగా హన కల్పించకుండా ప్రతి నెలా మామిడి తోటల్లో చేయవలసిన పనులపై అవగాహన కల్పించి 2024 మర్చి నెలలో ఎగుమతిదారులు, రైతుల సమా వేశాలు ఏర్పాటు చేసి రైతుకు ధర వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి.

జిల్లా వ్యవసాయ అధికారి,చంద్రా నాయక్

అన్నమయ్య జిల్లాలో రైతులు వరి, మామిడి పొలాలలో పచ్చ రొట్ట ఎరువుల కింద జనుము, జీలుగ, పిల్లి పెసర వంటి వాటిని వాడుతుంటారు. దీన్ని ద్రుష్టి లో పేట్టుకొని జిల్లాలోని అన్ని మండలాలకు జనుము 1200 క్విన్టళ్ళు, జీలుగా 1500 క్విన్టళ్ళు, పిల్లిపెసర 150 క్విన్టళ్ళు మొత్తం కలిపి 2850 క్విన్టళ్ళు తెప్పించి జిల్లాలో ని ప్రతి ఆర్బికే పరిధిలో ఉంచడం జరిగింది. ప్రతి రైతు కూడా వరి పొలాల్లో, మామిడి తోటల్లో వీటిని పచ్చ రొట్ట ఎరువుగా వాడి అధిక దిగుబడులుసాధిస్తారనికోరుకుంటున్నామని పేర్కొన్నారు.

రుచికరంగా మిస్టర్ ఇరానీ చాయ్ రెస్టారెంట్

డిప్యూటీ సీఎం అంజాద్ భాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర ప్రజలకు ఇష్టమైన హైదరాబాద్ ఇరానీ చాయ్‌ని అందుబాటు లోకి తీసుకురావడం శుభ పరిణామం అని ఉపముఖ్యమంత్రి అంజాద్‌భాష అన్నారు. ఆదివారం కడప నగరంలోని రాజారెడ్డి వీధి దగ్గర పోలీస్ పెట్రోల్ బంక్ వద్ద మిస్టర్ ఇరానీ చాయి రెస్టారెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగర ప్రజలకు హైదరాబాద్ తరహాలో మంచి రుచికరమైన ఇరానీ చాయ్ ఫ్రైడ్ చికెన్ పిజ్జా బర్గర్ స్నాక్స్ మొదలగునవి అందుబాటులోకి మిస్టర్ ఇరానీ చాయ్ రెస్టారెంట్ యజమానులైన అహ్మద్, నవాజ్, ఖాదర్ లు తెచ్చారన్నారు. యువత మంచి మార్గం ఎంచుకొని వ్యాపార రంగంలో స్థిర పడాలని ఉద్దేశంతో విదేశాలలో ఉంటూ స్వదేశానికి వచ్చి తను ఎంచుకున్న వ్యాపారాన్ని దినదిన అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్, టీటీడీ బోర్డు మెంబర్ మాసిమాబాబు, ఉమైర్, కార్పొరేటర్ షఫీ, ఎన్నారై గ్రూప్ బిహెచ్ ఇలియాస్, అన్సర్, బాబు, గయాజ్, డివిజన్ ఇన్చార్జులు మేసా ప్రసాద్, సుబ్బరాయుడు, వారి మిత్రబృందం, తదితరులు పాల్గొన్నారు.

సుగవాసిని కలిసిన రాయవరం టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-రాయ చోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబును రాజంపేట నియోజకవర్గం సుండుపల్లె మండలం రాయవరం నాయకులు రఫీ మరియు కుడుంవాండ్లపల్లె రవి గౌడ్ మరియు అనుచరులు విచ్చేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, ప్రవీణ్ కుమార్, అరుణ్ కుమార్, రాజేష్, సాయి కుమార్, సురేష్, పవన్ కుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురికి తీవ్ర గాయాలు..

గాయపడ్డ వారిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరం

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లి, కురబలకోట మండలాల్లో శనివారం రాత్రి, ఆదివారం ఉదయం జరిగిన మూడు వేరు వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు తీవ్రంగా గాయపడగా వారిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రోడ్డు ప్రమాదాలకు సంబంధించి ఆయా పోలీస్ స్టేషన్లో ఎస్ఐల కథనం ఇలా ఉంది. మదనపల్లె మండలం ఆరోగ్యవరానికి చెందిన తాత మనవరాలు గాబ్రియల్ జాన్(72) తన మనవరాలు అశ్వని(28)ని ఆర్టీసీ బస్టాండులో వదలడానికి బైకుపై మదనపల్లెకు బయలుదేరారు. స్కూటర్ బాలాజీనగర్ వద్దకు రాగానే వెనకనే వస్తున్న ప్రయివేట్ శ్రీవారి బస్సు వీరిని ఢీకొట్టింది. ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. 108లో జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో డాక్టర్లు తిరుపతికి రిఫర్ చేశారు. మరో ఘటన కురబలకోట మండలం అంగళ్లులో శనివారం రాత్రి జరిగింది. వివరాలు.. తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె పంచాయతీ జల్లావాండ్లపల్లికి చెందిన హరిప్రసాద్(22), సొంత పనిమీద బైకుపై మదనపల్లెకు బయలుదేరాడు. అంగళ్ళు సమీపానికి రాగానే ఎదురుగా వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అలాగే కుక్క అడ్డొచ్చి బైకు అదుపుతప్పి పడడంతో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన కురబలకోట మండలంలో ఆదివారం జరిగింది. గుర్రంకొండకు చెందిన షఫీ(19) సొంత పని మీద బైకుపై మదనపల్లెకు వచ్చాడు. తిరిగి స్వగ్రామానికి బయలుదేరాడు. మార్గమధ్యలో కురబలకోట మండలం సర్కారుతోపు వద్దకు రాగానే కుక్క అడ్డొచ్చి అదుపుతప్పి పడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ అతడిని జిల్లా ఆసుపత్రిలో చేర్చారు. స్థానిక రాగిమకులపల్లికి చెందిన సురేష్ 40ని, నెమలి నగర్ వడ్డిపల్లి కి చెందిన రెడ్డి శేఖర్ బైకు ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. పై ఘటనలపై ఆయా పోలీస్ స్టేషన్ ఎస్ఐలకి చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

భూ హక్కు చట్టం కాదు భూ బకాసురుల చట్టం:సిపిఐ

ఉపసంహరించుకునేంతవరకు ఉద్యమం కొనసాగిస్తాం -భోగి మంటల్లో జీఓ ప్రతుల దగ్ధం చేసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇటివల తీసుకువచ్చిన నిషేధిత భూముల జాబితా 22 ఏ చట్ట సవరణ, సిఏఆర్‌డి ప్రైమ్ 2.0 సచివాలయాలకు భూముల రిజిస్ట్రేషన్ చేసే హెూదా కల్పన, శాశ్వత భూ హక్కు చట్టం 27/2023 తీసుకురావడం వెనుక ఈ రాష్ట్రంలో విలువైన ప్రభుత్వ, ప్రైవేటు ఆస్థులను ఆక్రమించి అమ్ముకొని సొమ్ము చేసుకునే కుట్రలు దాగి ఉన్నాయని, భూబకాసురుల చట్టం ఉపసంహరించుకునేంతవరకు ఉద్యమం ఆగదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య, ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడులు స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద భోగి మంటల్లో జీవో ప్రతుల దగ్ధం అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో భూమిలేని పేదలకు బంజరు భూములు పంపిణి చేసేందుకు పాలక ప్రభుత్వాలు అసైన్‌మెంట్ కమిటీల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు భూములు కేటాయించాలన్నారు. వారికి కేటాయించిన భూములు కొంతమంది అన్యాక్రాంతం చేయడం, దౌర్జన్యంగా కొనుగోలు చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని అసైన్‌మెంట్ భూములను అమ్మడం, కొనుగోలు ఆపాలని చేసిన విజ్ఞప్తులకు అసైన్‌మెంట్, దేవదాయ, ఇనామ్, వక్ఫ్‌బోర్డ్, వంక, వాగు, చెరువు, రస్తా భూములను నిషేధిత భూముల జాబితా 22ఏలో చేర్చిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి డాట్ ల్యాండ్ క్రమబద్ధీకరణ పేరుతో అసైన్మెంట్ భూములను నిషేధిక భూములను రిజిస్ట్రేషన్కు అంగీకరిస్తూ 22ఏ చట్ట సవరణ చేసి ఆక్రమించి అమ్ముకోవడానికి ద్వారాలు తెరిచారన్నారు. దీనివల్ల భవిశ్యత్తులో దళిత, బహుజన, మైనార్టీ వర్గాలకు భూమిని శాశ్వతంగా దూరం చేయడమే అవుతుందన్నారు. అధికారులను ప్రలోభపెట్టి తప్పుడుపత్రాలు సృష్టించి అడ్డగోలుగా ఆక్రమించిన అధికార పార్టీ నేతల ఆస్థిని చట్టబద్ధత కల్పించేందుకు శాశ్వత భూహక్కు చట్టం 27/2023 తీసుకువచ్చి అధికార పార్టీ నామినేటెడ్ ట్రిబునల్‌కు సర్వహక్కులు కల్పించి రాజ్యాంగ స్ఫూర్తిని విరుద్ధంగా తీసుకువచ్చారన్నారు. అందుకోసం తక్కువ సమయంలో ఎక్కువ భూములను అధికార పార్టీ కనుసన్నల్లో రిజిస్ట్రేషన్ చేయించేందుకు గ్రామ, వార్డు సచివాలయాలకు సబ్ రిజిస్ట్రార్ స్థాయి అధికారాలు కట్టబెట్టి పార్టీ కనుసన్నల్లో అధికారికంగా ఆస్థులను కబ్జా చేసేందుకు జగన్ సర్కారు కుట్రలు చేస్తుందన్నారు. అధికార పార్టీ కుట్రలను తిప్పి కొట్టకపోతే భవిశ్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్థులకు రక్షణ లేకుండా పోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు శివారెడ్డి, రామకృష్ణ, చంద్రశేఖర్, షరీఫ్, మచ్చాశ్రీను, మద్దిలేటి, రవిచంద్ర, ఏఐవైఎఫ్ ఉపాధ్యక్షులు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి : అమీర్‌బాబు, లక్ష్మీ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని ప్రజలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన జీవో కాపీలను జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పరిపాలనను నిరసిస్తూ భోగి మంటల్లో జీవో పత్రాలను తగలబెట్టారు. ఆదివారం తెల్లవారుజామున తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు కడప నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ విఎస్ అమీర్‌బాబు ఇంటి వద్ద బోగి మంటల్లో కాల్చడమైంది. ఈ సందర్భంగా కార్యకర్తలు, విఎస్ అమీర్ బాబు, సీనియర్ నాయకులు అలంకానిపల్లె లక్ష్మీ రెడ్డి, కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక రాక్షస పరిపాలన, నియంతన పాలన, విలయ తాండవం చేస్తూ ప్రజలను సుఖశాంతులతో జీవించేలాగ చేయడం లేదని ఎప్పుడూ నిత్యము ఏదో ఒక అరాచక కార్యక్రమాలతో, ఈ రాష్ట్రం అట్టోడికి పోతుందని మరి ముఖ్యంగా ఈ రాష్ట్ర ప్రజలు సైకో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో విసిగి వేసారి పోయే పరిపాలన సాగిస్తూ మరి ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీసే విధంగా అయిపోయింది. సంక్షేమ పథకాలను పూర్తిగా నెరవేరేమైపోయిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వము అధికార దాహంతో మరి ధన ఆశతో ఈ రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేస్తూ దేశంలోనే మన రాష్ట్రాన్ని నవ్వులపాలు చేసినటువంటి ఘనత సైకో జగన్మోహన్ రెడిక్డే దక్కింది. మరి ఈ ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పుడెప్పుడు గద్దె దింపాల మళ్లీ నూతన ప్రభుత్వము ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వాన్ని అందించాలా అటువంటి నాయకుడు ఎవరైనా ఉన్నాడు అంటే ఒక నారా చంద్రబాబు నాయుడు అని చెప్పేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో తెలియజేస్తున్నారు. రాబోయే ఎన్నికలలో కచ్చితంగా, తెలుగు రాష్ట్ర ప్రజలు తెలుగుదేశాన్ని అఖండ మెజార్టీతో గెలిపిస్తారని విశ్వాసం ప్రజల్లో ఉంది. మరి ఈనాడు ఎంత పవిత్రమైన భారత దేశంలోనే అతిపెద్ద పండగ ఈ సంక్రాంతి పండగ మరియు సంక్రాంతి పండుగ పర్వదినాన రాష్ట్ర ప్రజలందరూ కూడా సుఖశాంతులతో జీవించాలని, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, వాళ్లు నిత్యము సుఖశాంతులతో ఆనందించాలని మరి ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు భోగి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని విఎస్ అమీర్‌బాబు, అలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప నగర ఉపాధ్యక్షులు, మరియు 15వ డివిజన్ ఇంచార్జ్ కొండా సుబ్బయ్య, ప్రముఖ న్యాయవాది మరియు కడప నగర ఉపాధ్యక్షులు లింగాల శివ శంకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమారుడు మురళీమోహన్, కడప నగర మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్,6వ డివిజన్ సీనియర్ నాయకులు మామిళ్ళ శివ, ఇప్పల నాగేంద్ర నాయుడు, శేషయ్య నాయుడు, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ,39 వ డివిజన్ సీనియర్ నాయకులు ఇలియాస్, ఉక్కాయపల్లి శంకర్ యాదవ్, 19వ డివిజన్ మహిళ సీనియర్ నాయకులు మరియు కడప జిల్లా మహిళ అధికార ప్రతినిధి కటారి స్వర్ణలత, మృత్యుంజయ కుంట నూరు భాష, గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక నేరస్థుడు జగన్ రెడ్డి

మచ్చలేని నాయకుడు చంద్రబాబు

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా

విశాలాంధ్ర-రాయచోటి: దేశంలోనే పెద్ద ఆర్థిక నేరస్థుడు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు చంద్రబాబుపై కూడా అక్రమ కేసులు పెట్టారని ఒకటి కూడా రుజువు చేసుకోలేకపోయారన్నారు జగన్మోహన్ రెడ్డి గారు ఒక లక్షా 75 వేల కోట్ల అవినీతిపరుడని సిబిఐ మరియు ఈ డి లు కేసు పెట్టడం జరిగిందన్నారు కేసులకు భయపడి జగన్ రెడ్డి కోర్టులో వాయిదాలు తీసుకుంటున్నారని తెలిపారు జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడుని అక్రమంగా 53 రోజులు జైల్లో పెట్టి తద్వారా తెలుగుదేశం పార్టీ నాయకులు భయపడుతారని దుర్బుద్ధితో జగన్ రెడ్డి పన్నాగం పన్నారని. చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధికి అన్యాయంగా కుట్రతో చంద్రబాబు నాయుడుని జైల్లో పెట్టించారని దేశ ప్రజలందరూ చెప్పుకుంటున్నారని చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ప్రపంచంలోని 73 దేశాలు సంఘీభావం తెలపడం జరిగిందన్నారు. అది చంద్రబాబు నాయుడు గొప్పతనానికి నీతికి నిజాయితీకి నిదర్శనం అన్నారు. జగన్ రెడ్డిని జైల్లో 16 నెలలు పెడితే ఎవరు రోడ్ల మీద కు రాలేదన్నారు జగన్మోహన్ రెడ్డి మాదిరిగా చంద్రబాబు నాయుడు వైసీపీ నాయకులకు ధర్నాలకు ర్యాలీలకు అడ్డుకో లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజలే స్వచ్ఛందంగా బయటకు వచ్చి ర్యాలీలు ధర్నాలు నిరసనలు తెలియజేస్తుంటే వారికి ఎన్నో విధాలుగా అడ్డుకోవడం జరిగిందన్నారు. జగన్ పాలనలో చంద్రబాబుపై 13 అక్రమ కేసులు పెట్టారు దేనికి కూడా ఆధారాలు చూపలేదు అన్నారు 2004వ సంవత్సరంలో జగన్ ఆస్తి 1.73 కోట్లు మాత్రమే అని నాలుగు లక్షల కోట్లకు అమాంతంగా పెరిగారని ఈ రేంజ్ లో పెరిగిన ముఖ్యమంత్రి దేశంలో ఎవరూ లేరన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వాఖఫ్ బోర్డు ఉపాధ్యక్షులు అమీర్ జాన్ ప్రచార కార్యదర్శి రఫీ వార్డు అధ్యక్షులు పజిల్ సనావుల రాజు తదితరులు పాల్గొన్నారు

వేడుకగా బోగి పండుగ వేడుకలు

విశాలాంధ్ర – పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం బోగి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సంస్కృతీ సంప్రదాయాలకు అనుగుణంగా వేకువ జామున బోగి మంటలు వెలిగించారు. సంక్రాంతి పండుగకు ముందు రోజు బోగి పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ఆదివారం బోగి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అజ్ఞానమనే చీకటిని పారద్రోలి వెలుగులు ప్రసాదించాలని బోగి మంటలు అర్థాన్ని సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పులివెందుల పట్టణంలో ఏర్పాటు చేసిన బోగి పండుగ వేడుకల్లో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ ఏడాది కూడా ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే ప్రజలందరూ శోభాయమానంగా వర్ధిల్లాలని, పాడిపంటలతో పసిడి రాసులతో తులతూగా లని, అన్నిటికంటే రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని దేవుళ్లను వేడుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అలరించిన నాటక ప్రదర్శనలు

విశాలాంధ్ర– పులివెందుల: పులివెందుల పట్టణంలోని రాణి తోపులో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన నాటక ప్రదర్శన లు అలరించాయి. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని ఈ నెల 18వ తేదీ వరకు ప్రఖ్యాత ప్రసిద్ధి చెందిన సురభి సంస్థ వారు ఇక్కడ నాటక ప్రదర్శనలు ఇవ్వనున్నారు. ఈ క్రమంలో తొలిరోజు ప్రదర్శించిన పౌరాణిక, సాంఘిక ప్రదర్శనలు ప్రేక్షులను రంజింపజేశాయి. నాటక రంగానికే సురభి నాటక రంగ సంస్థ దేశానికే వన్నె తెచ్చింది. అటువంటి నాటక సంస్థ పులివెందుల ప్రాంతంలో ప్రదర్శనలివ్వడం ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారు. ఈ నెల 18వ తేదీ వరకు నాటక ప్రదర్శనలు కొనసాగను న్నాయి. ఈ ప్రదర్శనలను ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పౌరసరఫరాలశాఖ డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డిలు కోరారు.

బోగి మంటల్లో జీవో ప్రతులు వేసి టీడీపీ నిరసన

విశాలాంధ్ర – రైల్వేకోడూరు: జగన్ రెడ్డి తీసు కొచ్చిన చీకటి జీఓ ప్రతులను తెలుగు దేశంపార్టీ నియోజ కవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు అధ్వర్యంలో కోడూరు టౌన్ లోని టిడిపి ప్రధాన కార్యాలయం ఎదుట ఆదివారం ఉదయం టిడిపి సీనియర్ నాయకులు గడికోట సుబ్బరా యుడు, మండల పార్టీ అధ్యక్షులు కొమ్మా శివ, మాజీ సర్పంచ్ నార్జాల హేమరాజ్, రాజంపేట పార్లమెంట్ వాణి జ్య విభాగం కార్యదర్శి బుంగటావుల రాజశేఖర్, పార్లమెంట్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు తెనేపల్లి చిన్న, తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు బాలుఇందిరమ్మ, నియోజకవర్గ ఆర్టీఎస్ కో ఆర్డినేటర్ తుంగా నవీన్ కుమార్ తదితరులు సమన్వయంతో కలసి చీకటి జీఓ ప్రతులను బోగి మంటల్లో వేసి దగ్ధం చేసి వినూత్న శైలిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగ యువతీ యువకుల భవిష్యత్తును నాశనం చేశారని నిప్పులు చెరిగారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో ఇచ్చిన ఉత్తర్వులను బోగి మంటల్లో వేసి దహనం చేశారు. అంగన్ వాడీలకు ప్రభుత్వం పంపించిన షోకాజ్ నోటీసులను కూడ బోగి మంటల్లో వేసి తగుల పెట్టి జగన్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జగన్ ప్రభుత్వానికి సమాధి కట్టడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.

భారత్ జోడో న్యాయ యాత్రతో..

దేశ రాజకీయాలలో పెనుమార్పు : తులసి రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఆదివారం నుంచి చేపడుతున్న భారత్ జోడో న్యాయ యాత్రతో దేశ రాజకీయాలలో పెను మార్పులు వస్తాయని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్. ఎన్.తులసి రెడ్డి అన్నారు. ఆదివారం కడపలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాహుల్ యాత్ర 2024–జనవరి 14 నుండి మార్చి 20 తేది వరకు 6713 కిలోమీటర్లు మణిపూర్ నుండి ముంబై వరకు సాగుతుం దన్నారు. 15 రాష్ట్రాలు, 110 జిల్లాలు, 100 లోక్ సభ నియోజకవర్గాలు, 327 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 66 రోజులపాటు ఉంటుందన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం రాహుల్ గాంధీ పోరాడుతున్నా రన్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, రైతుల, కార్మికుల దుస్థితి, పేద – ధనికుల మధ్య వ్యత్యాసం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తారు. యువత, మహిళలు, అణగారిన వర్గాల వారితో సంభాషిస్తారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశానికి శని గ్రహంల దాపురించింది. దేశాన్ని అప్పుల భారత్ చేసింది. ఈ 10 సంవత్సరాల్లో రూ.115 లక్షల కోట్ల అప్పు చేసింది. దేశాన్ని మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టింది. వంటగ్యాస్, డీజిల్, పెట్రోలు, ఎరువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేవు. నిరుద్యోగం విలయతాండవం చేస్తోంది. 14 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. మోడీ పాలనలో ప్రజలకు అచ్చే దిన్ బదులు చచ్చేదిన్లు దాపురించాయ న్నారు. ఈ విషయాలపై యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ ప్రజలకు అవగాహన కల్పిస్తార న్నారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు జిల్లా కమిటీకి ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, పిసిసి ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, పిసిసి డెలిగేట్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, పిసిసి మైనార్టీ ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, సుబ్రహ్మణ్యం శర్మ, షేక్ గౌసియా, శ్యామలమ్మ, నాగరాణి, తిరుపాల్ రెడ్డి, బోరెడ్డి నరసింహ రెడ్డి, అబ్దుల్ రసూల్, ఆకుల వెంగల్ రెడ్డి, బాలు, పూల నజీర్, గోగుల రమేష్, సంధానిభాష పాల్గొన్నారు.

సీఎంగా జగన్‌కు ఇదే ఆఖరి సంక్రాంతి: టీడీపీ

విశాలాంధ్ర-సుండుపల్లె : రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని, సీఎంగా జగన్మోహన్ రెడ్డికి ఇదే ఆఖరి సంక్రాంతి అని మాజీ జెడ్పీ చైర్మన్, తెదేపా పార్లమెంటరీ నేత సుగవాసి బాలసుబ్రమణ్యం తెలిపారు. మండలంలోని పెద్దబిజపల్లెలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన తాడు లాగుడు పోటీలకు ఆయనను బలిజ సంఘం నాయకులు ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ ఏర్పాటు చేశారు. అనంతరం తాడు లాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానికి రోజులు చెల్లిపోయాయని, ప్రజలు చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అరాచకాలు, అక్రమాలు, చేస్తున్న ప్రభుత్వాన్ని ఈ సంక్రాంతితో రాష్ట్రం నుండి వెలివేయాలన్నారు. జగన్ పాలనలో కాపులకు తీరని అన్యాయం చేశారని విమర్శిం చారు. రానున్న ఎన్నికల్లో మన సత్తా ఏంటో నిరూ పించాలని పిలుపు నిచ్చారు. ఈసారి రాజంపేట ఎంపీ అభ్యర్థిగా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రజలందరి ఆశీస్సులతో పోటీ చేస్తున్నానని నన్ను ఆదరించాలని కోరారు. ప్రజలందరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంక్రాంతి సంబరాలను ప్రశాంత వాతావరణంలో జరుపు కోవాలని కోరారు. ఆటల్లో గెలుపోట ములు సహజంగా ఉంటాయని క్రీడాకారులకు తెలియ పరిచారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ మండలం అధ్యక్షులు కల్లే రెడ్డప్ప, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి శివకుమార్ నాయుడు, రాజంపేట పార్లమెంట్ వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి దామోదర్ నాయుడు తెదేపా సీనియర్ నాయకులు చిట్టెం రామచంద్ర, ప్రతాప్ రెడ్డి, చెన్నంశెట్టి వెంకటరమణ, రామంజులు, మేకల మహ బూబ్ బాషా, ఎర్రంరెడ్డి, చాన్‌భాష, రామయ్య, మాజీ ఎంపీ టీసీ మోహన, పోకల సిద్దయ్య, మునిస్వామి, జనసేన మండ ల నాయకులు రామ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కోనగవేశ్వరుడికి పర్యాటక శోభ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండలం మోట్నూ తల పల్లె గ్రామానికి అల్లంత దూరంలో కోనగవేశ్వ రుడికి పర్యాటక శోభ సంతరించు కోనుంది. ఇక్కడ పార్కును ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించిన నిర్మాణ పనులు కూడా వేగవంతగా సాగుతున్నాయి. ఇక్కడ ప్రాచీన కాలం నాటి కోనగవేశ్వరాల యం ఉంది. ఇక్కడ ప్రకృతి సహజ సిద్ధంగా వెలసిన స్వయంభూ లింగం ఉంది. దట్టమైన శేషాచలం అడవుల్లో కోన మధ్య ఉండటం వల్ల కోనగవేశ్వ రస్వామి ఆలయం అని పేరు వచ్చింది. అమర్‌నాథ్ తర్వాత ఇక్కడి కోనగవేశ్వ రస్వామి స్వయంభూ లింగం వెలిసిందని ఈ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. ఆలయ ప్రాకారాలను బట్టి చూస్తే ప్రాచీన కాలంలో ఆలయం వెలిసినట్టు తెలుస్తోంది. ఒకప్పుడు కొండలలో రాళ్లు రప్పలు దాటుకుని వెళితేకానీ కోనగవేశ్వం స్వామి దర్శనం గగనమవుతుంది. ఈ ప్రాచీనకాలం నాటి ఆలయాన్ని భక్తులకు అందు బాటులోకి తెచ్చేందుకు పుష్పగిరి ఓబులరెడ్డి రంగప్ర వేశం చేశారు. ఆయన దాతల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఆలయ అభివృద్ధి విషయమై ముఖ్యమంత్రి జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఓఎస్డీ అనిల్ కుమార్‌రెడ్డిలను కూడా ఓబులరెడ్డి సంప్రదించారు. ఆలయానికి తాపలు ఏర్పాటు చేయడంతో కోనగవేశ్వర స్వామి దర్శనభాగ్యం సుగమమైం ది. ఆలయం అంచెలం చెలుగా అభివృద్ధి చెందుతుం డటంతో భక్తుల తాకిడి కూడా అధిక మైంది. గత ఏడాది పొడవునా ప్రతి పౌర్ణమి రోజున స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇప్పుడు పార్కు కూడా ఏర్పాటు చేస్తుండటం తో ఆలయానికి ప్రకృతి శోభ సంత రించుకోనుంది. వీలైనంత వరకు పార్కుతో పాటు మరిన్ని సౌకర్యాలు భక్తులకు అందు బాటులోకి తీసుకువచ్చేం దుకు కృషి చేస్తున్నట్లు ఓబులరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

సంఘం నాసిరుద్దీన్‌కు సంక్రాంతి సత్కారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : స్వర్గీయ ఎన్టీ రామారావు మీద అభిమానంతో ఆయన పెట్టిన తెలుగుదేశం పార్టీలో సామాన్య అభిమానిగా చేరి జిల్లా వాక్ బోర్డ్ చైర్మన్‌గా హజ్ హౌస్ కమిటీ చైర్మన్గా సంఘం నసీరుద్దీన్ ప్రజలకు సేవలు అందించాలని టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య అన్నారు. ఆదివారం నా తెలుగువారి ముఖ్య పండుగ సంక్రాంతి సందర్భంగా ఆయనను సత్కరించడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లిం విద్యార్థుల చదువు కొరకు తనవంతుగా మదీనా ఇంజనీరింగ్ కళాశాల ను ఏర్పాటుచేసిన ఘనత ఆయనదేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జాకీరుద్దీన్, గౌస్ పీర్, రాయల్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసుని కళ్యాణం

కమనీయం

గోదాదేవి రంగనాయకుల కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర –సుండుపల్లె : సుండుపల్లె మండల పరిధిలోని మాచిరెడ్డిగారిపల్లె చిన్నపిడికిలో వెలసివున్న శ్రీ శ్రీ శ్రీ అతిరం బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సంక్రాంతిని పురస్కరించుకొని ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంగరంగ వైభవంగా గోదాదేవి రంగనాయకుల కళ్యాణ మహోత్సవం మాచిరెడ్డిగారిపల్లెకు చెందిన నంద్యాల వెంకటరమణ సోదరులు, కుటుంబ సభ్యులు శ్రీనివాసునికి పట్టువస్త్రాలతో మంగళ వాయిద్యాలతో వేద పండితులతో వేదమంత్రాలు అత్యంత వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే వెయ్యి మందికి అన్నదానం ఏర్పాటు చేశారు స్వామివారి గ్రామోత్సవానికి ప్రత్యేక వాహనం అలంకరణతో ఏర్పాటు రంగురంగుల విద్యుత్ దీపాలంకరణ డీజే తో పాటు సంస్కృతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలోరాఘవ, రెడ్డినాయక్, ఆనంద నాయక్ సుబ్బారామనాయక్ పాల్గొన్నారు.